అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 20 మార్చి 2023



'భయం వీడితే... జయం మీదే'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాస్తే విజయం వరిస్తుందని మంచి మార్కులు, ర్యాంకు వస్తున్నాయని సాంఘిక సంక్షేమశాఖ డీడీ సల్మా భాను పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో గల బాలికల ఏబీసీడీ వసతి గృహంలో 10వ తరగతి విద్యార్థులకు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, కంబాక్స్ లు, పెన్నులు, స్కేలు, అందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ సూపరింటెండెంట్ బీ. గోపాలకృష్ణ, ఏఎస్‌డబ్ల్యూ స్వామి, సత్యవతి, నిర్మల, విజయలక్ష్మి, వసతి గృహ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులు మృతి

నవతెలంగాణ-చిట్యాల

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులు మృతిచెందిన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ మేడిపల్లికి చెందిన హంద్రీరాజు (30) బైక్‌పై కుటుంబ సభ్యులతో నలగొండకు వెళుతున్నాడు. పెద్దకాపర్తి శివారులో డివైడర్ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హంద్రీరాజు, కొడుకు ప్రిన్స్ నోయల్ (5) మృతి చెందగా అతని భార్య, కుమార్తెకు స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మ తెలిపారు.

నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజ్యం

- **దేశానికి బీజేపీ ప్రమాదకరమైతే అత్యంత ప్రమాదకరం ఆర్ఎస్ఎస్ భావజాలం**
- **మాజీ ఎమ్మెల్సీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

దేశ స్వాతంత్రానికి ప్రతిబింబం మల్లు స్వరాజ్యం,నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజ్యం, దేశానికి బీజేపీ ప్రమాదకరమైతే అత్యంత ప్రమాదకరం ఆర్ఎస్ఎస్ భావజాలం అని మాజీ ఎమ్మెల్సీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.ఆదివారం సూర్యాపేట మండలం రాయినిగూడెం గ్రామంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, తుంగతుర్తి మాజీ శాసన సభ్యురాలు, మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతిసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.మల్లు స్వరాజ్యం ఈ తరానికి ఒక స్ఫూర్తి అని అన్నారు.ఆమె పోరాటం అందరికీ ఆదర్శమని కొనియాడారు.మల్లు స్వరాజ్యం ఈ తరానికి ఒక స్ఫూర్తి,ఆమె పోరాటం అందరికీ ఆదర్శం అన్నారు. తుపాకీ పట్టి నిజాంను గడగడలాడించిన వీరవనిత అని కొనియాడారు.ఆమె జీవితం ప్రజలకు అంకితం అన్నారు.నమ్మిన ఆశయం కోసం పురుషులతో మహిళలకు సమాన హక్కులు



ఉండాలని కొట్లాడిన వీర వనితని పేర్కొన్నారు. కాగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మాత్రం మహిళలపై పురుషులతో సమాన హక్కులు లేకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మత పోరాటంగా చిత్రీకరిస్తుందని విమర్శించారు.ఇది ఆనాటి అమర వీరుల త్యాగానికి ద్రోహం చేసినట్టే నని బిజెపి పై మండిపడ్డారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం అయిన లౌకితత్వాన్ని రక్షించు కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ మత సామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్న శక్తులను అడ్డుకోవడానికి లౌకిక వాదులు,లౌకిక శక్తులు, రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని కోరారు. నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజ్యం అని ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలను, అరాచకాలను ఎదిరించడం లో స్వరాజ్యం చూపిన తెగువ ఎనలేనిది కొనియాడారు. నేటి యువతరానికి ఆమె లాంటి యోధుల జీవితాలు స్ఫూర్తి అన్నారు. మల్లు స్వరాజ్యం తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని, తమలాంటి వారికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణలో తుపాకీ పట్టిన మొట్టమొదటి మహిళగా కీర్తి గడించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక



కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

మహిళాలోకానికి దిక్సూచి మల్లు స్వరాజ్యం
సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యురాలు ఎస్. పుణ్యవతి

మహిళ లోకానికి దిక్సూచిగా మల్లు స్వరాజ్యం నిలిచారని, ఆమె మరణించలేదని ప్రజల హృదయాలలో నిలిచి ఉందన్నారు.రాష్ట్రంలో ఎక్కడ మహిళలపై దాడులు, దౌర్జన్యాలు జరిగినా వాటికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తుచేశారు.సారా వ్యతిరేక ఉద్యమంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర గొప్పదన్నారు.అప్పటి అనేక ప్రభుత్వాలను ప్రజాసమస్యల ద్వారా అసెంబ్లీలో గర్జించి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహిళా నేత మల్లు స్వరాజ్యం అన్నారు.మహిళలకు సంపూర్ణ స్వరాజ్యం రావాలని ఆమె కోరుకున్నారని, ఆ దిశగా మహిళలు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకం
మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన జీవితాంతం త్యాగం చేసిన మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకమని నల్గొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు.నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై ఆమె చేసిన పోరాటం మరువలేనిదన్నారు.మల్లు స్వరాజ్యం భీంరెడ్డి నర్సింహారెడ్డి చేసిన పోరాటాల ఫలితంగానే సూర్యాపేట జిల్లాలో సాగునీటి సమస్య పరిష్కారం అయ్యింది అన్నారు. మహిళ నాయకురాలుగా తన జీవితాంతం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారని తెలిపారు.నాడు తెలంగాణలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 14 సంవత్సరాల చిరుప్రాయంలోని తుపాకీ పట్టి దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా



పోరాడిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి రెండుసార్లు శాసన సభ్యురాలుగా ఎన్నికై ఆ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని చెప్పారు.

శాసనసభకే వన్నెతెచ్చిన మహానేత మల్లు స్వరాజ్యం
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

చట్టసభలకే వన్నెతెచ్చిన మహానేత మల్లు స్వరాజ్యం అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే అధికార పార్టీ నాయకులు హడలి పోయేవారన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో మల్లు స్వరాజ్యం పాత్ర మరువలేనిదన్నారు.మహిళ అయినప్పటికీ పురుషులతో ఏమాత్రం తీసిపోని విధంగా పని చేశారని తెలిపారు. నిస్వార్థంగా ఈ ప్రాంత ప్రజల మనస్సును దోచుకున్న నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు.నేడు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు ప్రతి మహిళ మల్లు స్వరాజ్యాన్ని



స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని పిలుపునిచ్చారు.

స్వరాజ్యం అంటే వ్యక్తి కాదు శక్తి, ఉద్యమ కిరటం
మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

స్వరాజ్యం అంటే వ్యక్తి కాదు శక్తి, ఆమె ఒక ఉద్యమ కిరటం అని, సురాజ్యం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.స్వరాజ్యం చిన్న వయస్సులోనే నాయకురాలుగా ఎన్నో దాడులను, దౌర్జన్యాలను, వివక్షలను,కుటుంబ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, జీవితమంతా ప్రజల కోసం, ఉద్యమం కోసం, అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వీరనారి అన్నారు.కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు ఏక్కడ, ఏ ఇబ్బంది వచ్చినా,ఉద్యమాలలో అక్రమంగా కార్యకర్తలను అరెస్టు చేస్తే, వెంటనే వెళ్లి కార్యకర్తల పై పెట్టిన కేసులను విడిపించి, కార్యకర్తలకు అండగా నిలిచిన ఘనత వీర వనిత స్వరాజ్యం అన్నారు. స్వరాజ్యం అంటేనే కార్యకర్తలకు ధైర్యం, నమ్మకం,విశ్వాసం అన్నారు.అందుచేత ఆమెను ఆదర్శంగా తీసుకొని, ప్రతిఒక్కరూ ఉద్యమంలో ముందుకు సాగాలన్నారు.ప్రయివేట్‌కంపెనీల లాగా, కార్పొరేట్ రాజకీయాలు



ప్రజలను మభ్యపెట్టి పగటివేషగాలు లాగా పార్టీలు ఏర్పాటు చేసుకొని ప్రజలను మభ్యపెట్టే ధోరణిలో రాజ్యమేలుతున్నాయన్నారు.ప్రజలు అటువంటి పార్టీలకు బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయన్నారు.ప్రజల కోసం పనిచేసే పార్టీ, కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.,వ్యవసాయ పెట్టుబడులపై భారం పెరిగి పోతుంటే,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం,750 మంది రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారని,మోడీ అధికారంలోకొచ్చి ఎనిమిదన్నరేండ్లవుతున్నా ప్రజలకు చేసిందేమీ లేదన్నారుకేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై మన తెలంగాణ రాష్ట్రంలో మార్చి 15 నుండి 29వరకు సీపీఐ(ఎం) ప్రజా చైతన్యయాత్రలు చేపడతున్నామన్నారు.ఈ జన చైతన్య యాత్ర దేశంలో జరుగుతున్న అవినీతిని ప్రజలకు తెలియజేయడం కోసమని, ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్రకమిటీసభ్యులు పుణ్యవతి , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ,సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, స్వరాజ్యం కూతురుపాదురి కరుణ, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, మట్టి పెల్లి సైదులు ,నగారపు పాండు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి ,సీపీఐ(ఎం) 3 టౌన్ కార్యదర్శి మేకనబోయిన శేఖర్, వ్యవసాయ కార్మికసంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు ములకపల్లి రాములు,11వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని, మల్లు స్వరాజ్యం కుటుంబ సభ్యులు మల్లు అరుణ్, మల్లు ఆధిత్య, పాదూరి శశి తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పండుగకు వేప పూత కరువు

- **జిల్లావ్యాప్తంగా తెగుళ్లతో వేప చెట్లు**

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉగాది పండుగ అంటేనే తెలుగు ప్రజలందరికీ ప్రీతికరమైన పర్వదినం.ఉగాది పంచాంగంతోనే తెలుగు ప్రజల కాలమానం ముడిపడి ఉంది.ఈ పండగను ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు భక్తిశ్రద్ధల నడుమ ప్రకృతిని కొలుస్తూ వేప చేదు , బెల్లం తీపి, మామిడి వగరు, కొబ్బరి వంటి సర్రుచులతో ఉగాది పచ్చడి తయారుచేసి, ఇతరులకు పంచుతూ పండగను ప్రారంభిస్తారు. అట్లాంటి అద్వితీయమైన ఉగాది పండుగకు వేప పూత కరువైంది. వేప చెట్లకు తెగుళ్ల రావడంతో, గ్రామం, పట్టణం, పల్లె అని తేడా లేకుండా ఎక్కడ చూసినా వేప చెట్లు పూత, కాతలేకుండా, ఆకులు రాలిపోయి ఎండిపోయాయి. డిసెంబర్ జనవరి మాసం వచ్చేసరికే వేప చెట్లకు కరోనా మాదిరిగా తెగుళ్ల రావడంతో వేపకొమ్మలు ఆకులు రాలిపోయి నిర్జీవంగా దర్శనమిస్తున్నాయి.తెగుళ్ల రావడంతో వేపపుల్లలో పళ్ల తోముకునే వారు జంకుతున్నారు.ఈ తెగులు ఒక వేపచెట్టుకే కాకుండా చుట్టూ ఉన్న చెట్లకు సైతం సోకి ఎండిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పేరుతో ఒకవైపు మొక్కలు నాటుతున్నప్పటికీ యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా అటవీశాఖ అధికారులు 7.2 శాతం గ్రీనరీ పెరిగినట్లు చెబుతున్నారు. పెరిగిన గ్రీనరీ శాతం ఆధారంగా అంతా శాతం వేప చెట్లు తెగులు సోకడంతో నిర్జీవంగా మారుతున్నట్లు తెలుస్తుంది. పొలం గట్లపై , వ్యవసాయ క్షేత్రాల వద్ద, పశువుల దొడ్ల వద్ద జాతీయ రహదారి, గ్రామీణ రోడ్ల ఇరువైపుల ఎక్కువ శాతం పెంచబడ్డాయి. హరితహారం లో వేప చెట్లకు అన్ని మొక్కలతోపాటు ఉగాది పండగ వేప పూత లేకుండానే నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.బెల్లం పానకంతో,కొబ్బరి, వగరు మామిడికాయలతోనే ఉగాది నూతన సంవత్సర నిర్వహించడానికి ప్రజలు సిద్ధమవుతున్నారు.

కనుమరుగవుతున్న వేప చెట్లు

వేపచెట్లలో 5 శాతం నుండి 10 శాతం వరకు రియల్ ఎస్టేట్ కారణంగా పీకిలించబడ్డాయి. మరో ఐదు నుండి 10 శాతం రోడ్ల కిరువైపులా 100 ఏండ్ల కింద నాటి చెట్లు వాటి ఆయుష్ తీరడంతో ఎండిపోయి జీవచ్ఛవంగా మారాయి. కర్ర మాత్రమే మిగిలి ఉంది.ఆలేరు పట్టణం నుండి జనగామ జిల్లా బచ్చన్నపేట, సిద్ధిపేట జిల్లా చేర్యాల వరకు రోడ్ల కిరువైపులా 30 ఏండ్ల కింద విపరీతంగా వేప చెట్లు ఉండేవి. వందల సంఖ్యలో చెట్లకి తొలగించబడ్డాయి.మరికొన్ని చెట్లు వర్షాకాలం వానలకు,ఈదురు గాలులకు విరిగి రోడ్డుకు అడ్డంగా పడడంతో ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు కేంద్ర పరికరాల సహాయంతో వాటిని తొలగించారు.రోడ్లకు ఇరువైపులా చెట్లు ఉన్న కారణంగా పాదచర్లకు, వాహనదారులకు ఎండల తీవ్రతను తగ్గిస్తూ ఉంటుంది. రోడ్డు వేడిమీ తగ్గిస్తూ కాలకుండా వేప చెట్ల నీడ ఉన్న కారణంగా ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు,పాదచారులు ప్రయాణాలు చేసేవారు. చెట్ల నీడ కింద సేద తీరేవారు. కానీ నేడు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వేపచెట్లే లేకుండా పోయాయి. ఈ చెట్ల స్థానంలో జాతీయ రహదారి కిరువైపులా పూలమొక్కలు, ఇతర మొక్కలు వచ్చి చేరాయి. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి 150 కిలోమీటర్ల పొడవున అధిక శాతం కనుమరుగయ్యాయి.ఆలేరు నియోజకవర్గ కేంద్రం నుండి రాజపేట, ఆలేరు మోత్కూరు రహదారుల వెంట వేపచెట్లే లేవు.వేపచెట్లను పెంచాలని పర్యావరణ పరిరక్షణ ఔత్సాహికులు కోరుతున్నారు.

వేప చెట్లకు తెగులు రావడం సహజం



మండల వ్యవసాయ అధికారిణి-పద్మజ

వేపచెట్లకు తెగులు రావడం అనేది సహజమైనది.వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా వేపచెట్టుకు పాతఆకులు రాలిపోయి, కొత్త ఇగురు వస్తుంది.తెగుళు రావడం వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వేపచెట్టుతోపాటు ప్రతి ఏడు కానుగు,మామిడి, కాలే మాకు,ఇతర చెట్లకు తెగుళ్ల సోకుతున్నాయి.వేప చెట్లకు మందులు కొట్టాల్సిన పనిలేదు.వేపచెట్లకు తగినంత నీరందక ఆకులు రాలి తెగులు వచ్చే అవకాశం ఉంది.వర్షాకాలంలో తిరిగి మళ్ళీ వేపలు చిగురిస్తాయి.

హరితహారంలో వేప చెట్ల పెంపకానికి ప్రాధాన్యత
అటవీశాఖ అధికారి-వెంకటేశ్



హరితహారంలో వేపచెట్ల పెంపకానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నాం.అన్ని మొక్కలతో పాటు నర్సరీలలో వేపమొక్కలను 20 శాతం మేర పెంచుతూ, మొక్కలు నాటే క్రమంలో గ్రామాలు,మున్సిపాలిటీలలో పంపిణీ చేస్తున్నాం.చెట్లకు తెగుళ్ల గురించి హైదరాబాద్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు పరిశోధనలు సైతం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక అటవీ పెంపకంలో 7.2 శాతం గ్రీనరీ పెరిగింది.

పేదలను పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం

- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి**

నవతెలంగాణ-చిట్యాల



బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జన చైతన్య బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తెలిపారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తక్కువ సమయంలో లక్షల కోట్ల రూపాయలు సంపాదించిన అధానీ అనే కుబేరుడిపై ఈడీ, సీబీఐ వంటి సంస్థలు ఎందుకు విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. బీజేపీ సర్కార్ వలన పేదలకు ఒరిగింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నాయకులు కందగట్ల గణేష్, వడ్డేపల్లి ఎల్లయ్య నరసింహ చారి, అంజయ్య, ఈశ్వరయ్య, శత్రజ్ఞ , చారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో తెలంగాణ



- **శాసనమండలి చైర్మెన్ సుఖేందర్‌రెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించని పథకాలను తెలంగాణ రాష్ట్ర సర్కారు అమలు చేస్తోందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రయివేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 18 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరు అయిన రూ.6,38,500 విలువ గల చెక్‌లను ఆదివారం నల్లగొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. యావత్ దేశ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారని తెలిపారు.

శ్రీఆర్‌కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్,వలిగొండరూరల్

జిల్లాకేంద్రానికి చెందిన శ్రీఆర్‌కే ఆస్పత్రి, చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పల్లెపల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలో ఆదివారం 94వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో మొట్టమొదటిసారిగా లివర్‌స్కానింగ్ (ఫైబ్రోస్కాన్)ను ఏర్పాటు చేశారు. బీపీ, షుగర్, బీఎండీ, న్యూరోపతి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శ్రీఆర్‌కే ఆస్పత్రి అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ గ్రామ ప్రజలకు దీర్ఘకాల వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి లక్షణాలు గురించి వివరించారు.డాక్టర్ అశ్లేష దంత వైద్యనిపుణులు గ్రామ ప్రజలకు దంతాలను సంరక్షించుకోవాల్సిన అవసరం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, సర్పంచ్ చేగురి భిక్షపతి, ఉపసర్పంచ్ అజీమలన్‌బాబా, ఎంపీటీసీ చేగూరి భారతమ్మ చేగురి మల్లేశం, పడమటి జగన్మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు చేగూరి యాదయ్య ,పల్లె లింగస్వామి, చేగూరి దీపా, పవిత్ర ,మాజీ ఎంపీటీసీ రేకల మోహన్, అజయ్ ,పరమేష్ పంచాయతీ కార్యదర్శి సాయికుమార్,ఆస్పత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామీణ కళలను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

అంతరించిపోతున్న గ్రామీణ కళలను ప్రోత్సహించాలని చౌటుప్పల్ ఎస్సై దైద అనిల్ అన్నారు.ఉగాది సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గ్రామీణ కలల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రాన్ని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న కళాకారులను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.గ్రామీణ కళలు జీవన విధానంలో భాగంగా ఉంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులు, అధ్యక్షులు పోలోజు శ్రీధర్‌బాబు, మాజీ అధ్యక్షులు ఎరుకల మల్లేశం,ప్రధాన కార్యదర్శి పాశం రామరాజు, గౌరవ సలహాదారులు చిక్కనర్సింహ, పీసం చంద్రారెడ్డి, దొడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.

వడగళ్ల వానతో పంటలు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- **రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 18,19వ తేదీల్లో కురిసిన అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో రామన్నపేట, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపురం, భువనగిరి, పోచంపల్లి మండలాలలో శని, ఆదివారం కురిసిన వడగండ్ల వాన రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసిందన్నారు.దీంతో మామిడి, నిమ్మ పూత, కాయ నష్టపోయారన్నారు.వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామంలో జక్కా చంద్రారెడ్డికి చెందిన 2 ఎకరాల పొలం నీళ్లలో మునిగిపోయి వడగళ్ల వానతో నష్టపోయారని , జక్కా రాఘవరెడ్డికి చెందిన రెండెకరాల పొలం నష్టపోయాడన్నారు.పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేటట్టు లేదన్నారు.పెరుగుతున్న పురుగుమందులకు తోడు అప్పు చేసి పంట సాగుచేసినా రైతులకు ప్రకృతి వైపరీత్యాలు, వడగండ్ల వానతో నష్టపోయారన్నారు.వెంటనే వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనావేసి సత్వర చర్యలు తీసుకొని నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-దేవరకొండ

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ్య స్వచ్ఛంద సంస్థ 30వ వార్షికోత్సవ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలికలకు ఉన్నత విద్యను అందించేందుకు అనేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీలు చింతపల్లి సుభాష్, ఆరికంటి ముత్యాలమ్మ రాములు, సర్పంచులు అనురాధ, లక్ష్మి ఎంపిటిసి కోర్ర గౌతమి రామ్ సింగ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, స్వచ్ఛంద సంస్థ చైర్మెన్ తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వాన....కడగండ్ల వాన

నవతెలంగాణ-చిట్యాల



అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ.. ప్రతీకూల పరిస్థితులకు ఎదురొడ్డి పంటలు సాగు చేస్తున్న రైతాంగానికి ప్రకృతి సహకరించక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. ఆదివారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం అన్నదాత వెన్ను విరిచింది. సాధారణంగా ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో అకాల వర్షాలు కురివడం ఆనవాయితీగా వస్తుండగా, ఈసారి అసలేమాత్రం ఊహించని రీతిలో ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఈదురుగాలులతో కూడిన అకాల వర్షంతో చిట్యాల మండలంలో బీభత్సమే సృష్టించింది. వర్షానికి తోడు వడగండ్లు కురవడంతో పంటలకు అపార నష్టం వాటిల్లింది. వడగండ్ల వాన దాటికి వరిచేనులో వడ్లు నేలరాలడంతో అన్నదాతలకు కన్నీరు మిగిల్చింది. ఏమాత్రం ఊహించని రీతిలో కురిసిన అకాల వర్షం తమ ఆశలను ఆవిరిచేసిందని బాధిత రైతులు కంటతడి పెడుతున్నారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు తడిసి ముద్దవడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేతికందిన మీదట వర్షార్పణం అయ్యిందని బాధిత రైతులు విలవిల్లాడుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రభుత్వం ఆదుకోవాలి
గుండెబోయిన ముత్తయ్య (పెద్దకాపర్తి, రైతు)

అకాల వర్షం, వడగండ్ల వానతో వచ్చింది. ఈ కారణంగా నా పంట పొలం నేలపాలైంది. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

26న ఉచిత ఆరోగ్య శిభిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఈ నెల 26న పోలీసు ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మాధవ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరిని ఆదివారం కలిసి మాట్లాడారు. శిభిరంలో జనరల్ బాడీ చెకప్, బ్లడ్ షుగర్, కిడ్నీ ఫంక్షన్, కంటి, ముక్కు, గొంతు, కాలేయ పనితీరు పరీక్షలతో పాటు ఈసీజీ, టూడీ ఎకో అల్ట్రాసౌండ్ తదితర వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు పోలీసులు, ఉద్యోగ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్లు పద్మనాభరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2 సోమవారం 20 మార్చి 2023

వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురి గ్రామానికి చెందిన బందారపు బాలకృష్ణ కుమారుడు తులసిరామ్ ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ 15,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, అయితగొని అజయ్ పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలి

- ఆమె మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నల్లగొండ

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మృతి సీపీఐ(ఎం), ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆమె స్ఫూర్తితో యువత పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రథమ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను దృఢంగా నమ్మి 16 ఏళ్ళ వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారని తెలిపారు. తర్వాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవటం, వారికి శిక్షణ ఇవ్వటంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారని గుర్తుచేశారు. శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం తుపాకీ పట్టి నైజాం సంస్థానానికి వ్యతిరేకంగా ప్రజాకారులకు



నిడమనూరు

సింహస్వప్నంగ నిలబడ్డారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాల నిర్వహణలో ముఖ్యంగా మహిళలకు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయమని తెలిపారు. నాటి డిమాండ్లే నేటికీ అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. భూమికోసం, ఇంటి కోసం సంవత్సరాల తరబడి కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలోని కమ్యూనిస్టులు పదిలక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీ చేశారని గుర్తు



నల్లగొండ

చేశారు. మల్లు స్వరాజ్యం పెద్ద కుమారుడు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధంతో పాటు నాయకులను హత్యలు చేసినప్పుడు ఆ ప్రాంతాల్లో పార్టీని కాపాడటంలో ముందు ఉన్నారని తెలిపారు. ఆమె జీవితం నేటికీ మా కుటుంబంతో పాటు సమాజానికి ఆదర్శనీయమని తెలిపారు. జిల్లా పోరాట చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోయే యోధురాలు అని చెప్పారు. సమాజ మార్పు కోసం చివరి క్షణం వరకు



నల్లగొండ ఐద్వా ఆధ్వర్యంలో....

అలుపెరగని పోరాటం చేసిన వీరవనిత అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, మహమ్మద్ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పొట్టబత్తిని యాదగిరి, గుండాల నగేశ్, భూతం అరుణకుమారి, కోట్ల అశోక్‌రెడ్డి, బి.పరిపూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో....

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అలుపెరగని ఉద్యమ నాయకురాలు మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకై పునరంగితమవుదామని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో దొడ్డి కొమరయ్య భవనంలో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, నాగమణి, రాజేశ్వరి, రమ్య, మహేశ్వరి, పద్మ, సుధేష్ణ, వాణి, లక్ష్మి, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని సీపీఐ(ఎం) నిడమనూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య, ఆకారపు నరేష్, కుంచెం శేఖర్, కోదండ చరణ్‌రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు



నకిరేకల్

ఆకారపు నరేష్, వింజమూరు మూరి పుల్లయ్య, తగుళ్లకోటయ్య, ముంత మారయ్య, గన్నెబోయిన కొండలు, కన్నెబోయిన శ్రీను, జక్కల పాపయ్య తదితరులు ఉన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు, సీపీఐ



చిట్యాలటౌన్

(ఎం) నాంపల్లి మండల కమిటీ పక్షాన విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, సభ్యులు పల్లేటి కృష్ణ, ఎండీ. జానీ, ఎండీ.అయూబ్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మల్లు స్వరాజ్యం పేదల అభ్యున్నతి కోసం, మహిళా హక్కుల



నాంపల్లి

సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ అన్నారు. చిట్యాలలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో ఆదివారం నిర్వహించిన మల్లు స్వరాజ్యం వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడారు. ముందుగా స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అరూరి శీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా



నార్కట్‌పల్లి

రాజయ్య, రుద్రారపు పెద్దులు, బూరుగు క్రిష్ణ వేణి, కందుల అనిత, అక్కనపల్లి నాగయ్య, గుడిసె లక్ష్మి నారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజి శాసనసభ్యులు మల్లు స్వరాజ్యం వీరనారి అని మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ఆమె సేవలను కొనియాడారు. ఆదివారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి నార్కట్‌పల్లి పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా



మర్రిగూడ

వారు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ ,నన్నేసాబ్, దండు రవి, సైదులు అర్ధం శ్రీనివాస్ బోయపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ఒక వ్యక్తి కాదని ఎంతో మందికి పోరాటపటిమను నేర్పిన శక్తి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఆదివారం ఆమె ప్రథమ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎడ్ల అంజయ్య, లపంగి ముసలయ్య, పాల్గొన్నారు.

నకిరేకల్ : పీడిత ప్రజల గొంతుక మార్క్సిస్టు యోధురాలు మల్లు స్వరాజ్యం అని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మల్లు స్వరాజ్యం వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బి ప్రకాష్ రావు, చిన్నబోయిన నాగమణి, చాకుంట్ల నరసింహ, పన్నాల శశికళ, వంటపాక కృష్ణ, గింజల లక్ష్మి, ఆదిమల్ల శ్రీను పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి సీఎం కేసీఆర్ పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్‌లో గల రజక భవన్‌లో చాకలి ఐలమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో పొదుపు చేసుకుం టున్న ప్రోత్సాహంగా 250 ఇస్త్రీ పెట్టెలను ఎమ్మెల్యే తన స్వంత నిధుల నుండి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కులాల అధ్యక్షులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జిల్లా రజకసంఘం అధ్యక్షులు చిలకరాజు చెన్నయ్య, జిల్లా కన్వీనర్ పగిళ్ల సైదులు, జిల్లా స్థాయి సభ్యులు గోలి శంకర్, చిలక రాజు సతీష్, గడ్డం రాములు, భీమనపల్లి నగేష్, చర్లపల్లి మల్లేష్, శంకరమ్మ, జిల్లపల్లి, అరుణ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టూ టౌన్ సీఐగా నర్సింహారావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ టూ టౌన్ సీఐగా ఏ. నర్సింహారావును నియమిస్తూ జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగర్ కర్నూల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న నర్సింహారావు బదిలీల్లో భాగంగా మిర్యాలగూడకు బదిలీపై రానున్నారు. ఇక్కడ పని చేసిన సురేష్ ఇటీవల హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. కాగా సోమవారం నర్సింహరావు బాధ్యతలు స్వీకరించనున్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఈదురుగాలు అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాల వల్ల వారితోపాటు వాణిజ్య పండ్ల తోటలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. నష్టపోయిన రైతులను గుర్తించి వారికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ వాహనం ఎవరిది..?

- రెండు నెలలుగా రోడ్డు వెంబడి పార్కింగ్
- భయాందోళనలో ప్రజలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అమ్మనుబోలు గ్రామంలో రామాంజపురం రహదారి వెంట గత రెండు నెలలుగా గుర్తు తెలియని మహేంద్ర వాహనం రోడ్డు వెంబడి పార్కింగ్ చేసి ఉంది.

ఈ వాహనం ఎవరిది..?

అమ్మనుబోలు గ్రామంలో గల రామాంజపురం రోడ్డులో రోడ్డు వెంబడి ఏపీ 28వై 5500 అనే నెంబర్ గల మహేంద్ర వాహనం పార్క్ చేసింది. రెండు నెలల నుంచి వాహనం కోసం ఎవరు రాకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. రోజువారి పనులకు వెళ్లే మహిళలు ఆ గ్రామ ప్రజలు ఆ వాహనాన్ని చూస్తూ ఈ వాహనాన్ని ఇక్కడ ఎందుకు పెట్టారో.. ఎవరు పెట్టారు.. ఎవరు పట్టించుకోవడం లేదు అని గ్రామంలో చర్చ కొనసాగుతుంది. వాహనం చెడిపోతే బాగు చేసుకోనైనా తీసుకెళ్తారు. వాహనం దొంగలించబడితే పోలీసులకు సమాచారం ఇచ్చి వెతుకుతారు. గత రెండు నెలలుగా ఈ వాహనం ఎవరిదని పలు అనుమానాలు రేకిస్తుంది.

భయాందోళనలో ప్రజలు

ఏపీ 28వై 5500 ఈ వాహనం చెడిపోయిందా? లేకపోతే అసాంఘిక చట్ట వ్యతిరేక పనులకు ఉపయోగించి కావాలనే ఈ మహేంద్ర వాహనాన్ని వదిలేసి వెళ్లిపోయారా? అని అనుమానంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వాహనంలో ఇంకేమైనా చేస్తారా.. తెలియని పరిస్థితి ఉందని పోలీసులు వెంటనే ఈ వాహనం ఎవరిదో ఇక్కడ ఎందుకు పెట్టారో విషయాన్ని తేల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్యూన్యూస్ ఆఫీస్‌పై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరాబాదులో క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది హేయమైన చర్య అని ప్రశ్నిస్తే దాడులకు దిగుతారా..ఇంతగా దిగజారిపోయి మీడియాను భంగం పరిచే విధంగా రౌడీల చేత దాడులు జరిపించి ఆ రిపోర్టర్ల పై అక్రమ కేసులు బనాయించి చేస్తున్నది దుర్మార్గమని తెలిపారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నిడమనూరు



దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీకి కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నిడమనూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ జయప్రదానికై ఆదివారం మండల కేంద్రంలో ఐక్య మండల సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా లక్ష్మీనారాయణ హాజరైన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 2వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తానని, యాటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోడీ వాగ్దానాలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఈ విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 45 లక్షల 3వేల 97 కోట్ల బడ్జెట్‌లో సంక్షేమ రంగాన్ని విస్మరించి కార్పొరేట్లకు దోచి పెట్టేదిగా ఉందని విమర్శించారు. కాకులను కొట్టి గద్దలకేసిన చందంగా దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టే విధానాలపై, మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ ప్రచార క్యాంపెయిన్ గ్రామస్థాయి వరకు తీసుకుపోవాలని అందుకోసం జనరల్ బాడీలు, సభలు, సమావేశాలు, జీపు జాతాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుకూరి కోటేష్, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లబోతు సోమయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, సీఐటీయూ నాయకులు కోదండ చరణ్‌రాజ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కుంచం శేఖర్, తగుళ్ల కోటయ్య, కడారి వెంకన్న, కన్నబోయిన శ్రీను, ముంత మారయ్య, జక్కల పాపయ్య గన్నెబోయిన కొండల్, వింజమూరు పుల్లయ్య దితరులు పాల్గొన్నారు.

చెట్లు నరికిన వారిపై కఠినచర్యల చట్టం తేవాలి

- 560 జీవోను వెంటనే అమలు చేయాలి
- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తాటి, ఈత చెట్లను నరికే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ కొనసాగుతున్న కల్లుగీత కార్మిక సంఘం పాదయాత్ర ఆదివారం ఐదవ రోజు మండలంలోని తుంగపాడు నుంచి జప్తి వీరప్పగూడెం గ్రామాల్లో పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారుల పుణ్యమా అని భూములకు రేట్లు పెరిగిపోతుండడంతో భూమి యజమానులు తమ భూమిలో ఉన్న తాటి, ఈత చెట్లను అక్రమంగా తొలగిస్తున్నారు. తాటి, ఈత వనాల పెంపకం ప్రశ్నార్థకంగా మారిపోతుందన్నారు. తాటి ఈత చెట్లను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించే విధంగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న 560 జీవను వెంటనే అమలు చేయాలని, తాటి, ఈత, ఖర్జూర లాంటి పొట్టి వంగడాలను నాటి సంరక్షణ బాధ్యతలు కూడా సంబంధిత సొసైటీలకే అప్పగించాలని చెప్పారు. కల్లు గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న మాట్లాడుతూ 2022 -23 బడ్జెట్‌లో టాడి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి గీత కార్మికులకు ఇస్తానన్న హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం మొక్తాల లింగస్వామి, కాసాని సత్తయ్య, నర్సింగ్ సైదులు, జేరిపోతుల ధనంజయ, భూపతి శ్రీనివాస్, సోషల్ మీడియా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, గౌరవాధ్యక్షులు పామనగుల్ల అచ్చాలు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కందుకూరు రమేష్‌బాబు, రైతు సంఘం నాయకులు శరాబ్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పశువులు తరలిస్తున్న వాహనం పట్టివేత


- నాగర్ కర్నూలు జిల్లా

గోశాలకు తరలించిన పోలీసులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



జాతీయ రహదారి మీదుగా 44 పశువులను కబేలాకు తరలిస్తున్న వాహనాన్ని ఆదివారం చిట్యాల పోలీసులు పట్టుకున్నారు. చిట్యాల ఎస్ఐ ఎన్.ధర్మ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల పట్టణంలో క్రాస్‌రోడ్ వద్ద ఆదివారం ఐదున్నర గంటల సమయంలో పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా విజయవాడ వైపు నుండి డీసీఎం వ్యాను వస్తుండగా దాన్ని ఆపి తనిఖీ చేశారు. డీసీఎం వెనుక భాగంలో తార్పాల్ కట్టి అనుమానస్పదంగా ఉన్న వాహనాన్ని తనిఖీలు చేపట్టగా లోపల పశువులు కనబడ్డాయి. డీసీఎం వాహనంలో అక్రమంగా హైదరాబాదులోని కబేళాకు తరలిస్తున్న 44 పశువులను తరలిస్తున్నట్టుగా గుర్తించారు. వీటిలో 20 ఆవులు, 24 గేదలు ఉన్నాయి. డీసీఎంలో ఉన్నవారిని ప్రశ్నించడంతో ఏపీలోని రాజమండ్రిలోని రాజనగర్ నుండి పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని కబేళ్ళకు తరలిస్తున్నట్లుగా విచారణలో తేలిందని తెలిపారు. పట్టుబడిన పశువులను నాగర్ కర్నూల్ జిల్లాలోని వెల్దండి మండలం కర్ర వినపల్లి గ్రామంలోని గురునానక్ గోశాల ఫౌండేషన్‌కు పోలీసులు పంపించారు. ఈ మేరకు కేసును సుమోటోగా నమోదు చేసి పశువులను కొనుగోలు చేసి తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై ఎన్ . ధర్మ తెలిపారు.



మహిళల పోరాటాలకు మద్దతు ఇవ్వాలని వినతి

హుజూర్‌నగర్ :మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తమ సంస్థ విన్నపం పోరాటం చేస్తున్న పోరాటాలకు తమకు మద్దతు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘం జాతీయ నాయకుడు ఆర్.కృష్ణయ్యను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన విన్నపం పోరాటం సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చికూరు లీలావతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారి, నర్సింగ్ అధికారి కల్పన మాట్లాడారు. మహిళలకు అన్ని రంగాలలో 33శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు జయంతిపూజ దీప విజయలక్ష్మి పాల్గొన్నారు.



వడగళ్ల వానతో తీవ్ర నష్టం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో రాత్రి కురిసిన వడగండ్ల వానకు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.వరి,మామిడి పండ్ల తోటలు బాగా దెబ్బతిన్నాయి.పొట్ట కొచ్చిన వరిపంటకు రాళ్ల వర్షంతో బాగా నష్టం వాటిల్లింది.తిరుమలగిరి వస్తున్నతొర్రూరు ప్రధాన రహదారిపై రోడ్డుపై చెట్లు కూలడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది.పెట్రోల్ బంకు పక్కన చెట్టు కారుపై పడింది.మున్సిపాలిటీపరిధిలోని నెల్లిబండతండాలో గోడ కూలి 20 గొర్రెలు మృతి చెందాయి.జనగాం-సూర్యాపేట ప్రధాన రహదారిపై హోర్డింగ్ కూలడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది.





పంటనష్టం పరిశీలన

నవతెలంగాణ-తుంగతుర్తి

శనివారం రాత్రి మండల పరిధిలోని గొట్టిపర్తి,రావులపల్లి,మానాపురం, వెంపటి గ్రామాల్లో కురిసిన వడగండ్ల వానకు జరిగిన పంటనష్టాన్ని గుర్తించి రైతులను ఆదుకుంటామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్ అన్నారు.ఆదివారం తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు జగ్గు నాయక్, మండలవ్యవసాయ అధికారి బాలకృష్ణ,ఏఈఓ సాయిశ్రీజనలతో కలిసి ప్రాథమిక అంచనా నివేదికను తయారు చేశారు.ఈ నివేదిక ప్రకారం మండలంలో వరి-6235 ఎకరాలు, రైతులు-1420 మంది,మొక్కజొన్న 20-ఎకరాలు రైతులు- 20 మంది, మామిడి-920 ఎకరాలు, రైతులు- 162 మంది,మిరప-186 ఎకరాలు, రైతులు-91 మంది, నష్టపోయినట్లుగా అంచనా వేశామన్నారు.మొత్తం మీద మండలంలో అన్ని పంటలు కలిపి 7355 ఎకరాలు,1693 మంది రైతులు నష్టపోయినట్లు ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ ఆదేశానుసారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి సర్పంచ్ చందావెంకన్న,రావులపల్లి ఎక్స్‌రోడ్ తండా సర్పంచ్ గుగులోతు వెంకన్న, వెంపటి సర్పంచ్ అబ్బుగాని పద్మ సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నతలక్ష్యాన్ని ఎంచుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని, ఆ లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని నాగార్జున నిట్స్, ఒలంపియాడ్ హైస్కూల్ కరస్పాండెంట్ మారగానివెంకట్‌గౌడ్ విద్యార్థులకు సూచించారు.ఆదివారం మండలకేంద్రంలోని నాగార్జున హైస్కూల్‌లో నిర్వహించిన పదవ తరగతి వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుండే తన జీవితంలో సాధించాల్సిన లక్ష్యాల కోసం ఇష్టపడి చదివి జీవితంలో స్థిరపడాలని సూచించారు.అనంతరం విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారగాని విజయలక్ష్మి,ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్, రమేష్, సందీప్, సాయిరాం, వీరన్న, రాజేశ్వరి, శ్రీలత ,రాజేశ్వరి, మాధవి, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.



మామిడి, మిర్చి తోటలపరిశీలన

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని గొట్టిపర్తి,తిరుమలగిరి మండల పరిధిలోని జలాల్పురం గ్రామాలలో కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి,మిర్చి తోటలను జిల్లా ఉద్యానవనశాఖ అధికారి బి.శ్రీధర్ ఆదివారం పరిశీలించారు.రెండు మండలాల పరిధిలో 1380 ఎకరాలలో మామిడి, మిరప తోటలకు నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు.ఈ సందర్శనలో తుంగతుర్తి ఉద్యానవనశాఖ అధికారి వి.స్రవంతి, రైతులు టి.యాదగిరి, జి.సోమన్న, నిమ్మల రామచంద్రు, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



అన్ని దందాలు వాళ్లవే..

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బెల్టు షాపులు, ఇసుక దందా, మట్టి మాఫియా మొత్తం ఆ పార్టీ వాళ్లదే అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విమర్శించారు. హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా మండలంలో నిర్వహిస్తున్న పాదయాత్ర ధర్మాపురం, మేఘ్యతండా, రత్యాతండా, కేష్లతండా, వేపలతండాలలో ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను ఆదరిస్తేనే ప్రజల కష్టాలు కనుమరుగవుతాయని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అప్పుల పాలు చేశారు తప్ప ప్రజలకు ఏమి చేయలేదని అన్నారు. ధరణి పోర్టల్ రాకతో రైతులకు మేలు ఏమి చేకూరలేదని అన్యాయమే జరిగిందన్నారు. తెలంగాణ వస్తే విద్యార్థులకు ఉద్యోగాలు వస్తాయని ఎంతో ఆశపడ్డారని వారి ఆశల్ని అడియాశలు చేశారని అన్నారు. ధర్మాపురంలో తెలుగుదేశం పార్టీకి చెందిన బుడిగం సతీష్ ఆయన అనుచరులు రమేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గద్దల నాగరాజు, కొండేటి పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ యాట ఉపేందర్, కుందూరు వెంకటరెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, స్వామి నాయుడు, ఫరూక్, బొల్లికొండ మనోహర్, లెనిన్, స్టాలిన్, తాళ్ళ కృష్ణ, చిట్యాల రాజు, నెమ్మాది సైదులు, ముక్కెర్ల విక్రమ్, పోలిశెట్టి ధనమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పంపిణీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఆరాధ్య గ్లోబల్ మినిస్ట్రీస్ చర్చ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 40మంది మహిళలకు గత రెండు నెలలుగా స్ఫూర్తి క్లబ్ సంస్థ సహకారంతో కుట్టు మిషన్ శిక్షణ నిర్వహించగా ఆదివారం ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ పొడపంగి సునీల్ బాబు, స్ఫూర్తి క్లబ్ అధ్యక్షురాలు టీ. ప్రమీల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి క్లబ్ ఉపాధ్యక్షురాలు హైమావతి, సభ్యులు కోటేశ్వరి, శ్రీదేవి, విజయలక్ష్మి, పొడపంగి శోభారాణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్ల ప్రక్రియలో ఉన్న ఆటంకాలు తొలగించాలి

• ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉద్యోగుల,ప్రభుత్వ ఉపాధ్యాయుల,పెన్షనర్ల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్ల ప్రక్రియకు ఉన్న న్యాయపరమైన ఆటంకాలను అధిగమించి బదిలీలు చేయాలని పదోన్నతులు ఇవ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పండిట్, పీఈటీల ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు.ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరే వయస్సును ఆరేండ్లుగా నిర్ణయించడం కార్పొరేట్ విద్యా సంస్థల కోసం తప్ప ప్రభుత్వ పాఠశాలలకు ఉపయోగపడదని పేర్కొన్నారు.ఒకటో తరగతిలో చేరే వయస్సు ఐదేండ్లుగానే సాగించాలని డిమాండ్ చేశారు.టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు మాట్లాడుతూ రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠ్య పుస్తకాలను, ఏకరూప దుస్తులను సకాలంలో అందించాలని కోరారు.పాఠశాల గ్రాంట్లను విద్యాసంవత్సరం ఆరంభంలోనే జమ చేయాలని, పాఠశాలలో స్వీపర్లను నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు ఎస్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే.యాకయ్య, జిల్లా కార్యదర్శి బి.పాపిరెడ్డి,బి.ఆడమ్, జిల్లా కమిటీసభ్యులు డి.లాలు, బి.రమేష్,కర్నాకర్‌రెడ్డి, బి.ఆనంద్, ఏ.శీనయ్య, సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,ఎస్‌వి.సత్యనారాయణ,ఏ.వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు విప్లవ కెరటం విప్లవ జ్వాల ఎగురుతున్న నిప్పు కనిక మల్లు స్వరాజ్యం అని సీపీఐ(ఎం) మండలకమిటీసభ్యులు సానబోయిన ఉపేందర్ అన్నారు.మండలంలోని ఏపూరు గ్రామంలో ఆదివారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్వరాజ్యం గారి మొదటి వర్ధంతి సభకు ఏపూర్ గ్రామం నుండి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు తొండల నారాయణ, బెల్లంకొండ ఇస్తారి, నాయకులు రాంమల్లు, మల్లయ్య, వెంకటయ్య, యువజన సంఘం నాయకులు ఎరుకల నాగరాజు, బెల్లంకొండ రవి ,శేషగిరి, మల్లయ్య ఉపేందర్, తదితరులు తరలి వెళ్లారు.

తుంగతుర్తి :భూమికోసం,భుక్తి కోసం,విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం పాత్ర కీలకమని పాదూరి కరుణ,మల్లు కపోతంరెడ్డి,భీమ్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు.మండలపరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.అనంతరం మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతి సందర్భంగా అంకితం చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో యశోధ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వంద మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,స్థానిక సర్పంచ్ నకిరేకంటి విజయ్,మెంతబోయిన సింహాద్రి,రాములు,నిరంజన్‌రెడ్డి,వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో...

అర్వపల్లి : సూర్యాపేటలోని రాయినిగూడెం వద్ద జరిగే మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.తరలిన వారిలో వజ్జె సైదయ్య వజ్జె వినయ్‌యాదవ్ పనస భంద్రయ్య స్వరాజ్యం అభిమానులు ఉన్నారు.

పాలకవీడు:మల్లు స్వరాజ్యం మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం పాలకీడు మండలం బొత్తలపాలెం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ హాజరై మాట్లాడారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, తరికొండ వెంకటేశ్వర్లు, వడ్డే సైదయ్య గ్రామశాఖ అధ్యక్షుడు ఆర్లపూడి వీరభద్రం, సీపీఐ(ఎం) యూత్ అధ్యక్షుడు కట్టబోయిన లింగయ్య, కొనకంచి అంజయ్య, పాలకీడు మాజీ సర్పంచ్ బైరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాలకవీడులో...

ఒకవైపు ఆనందం... మరోవైపు దుఃఖం...



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పెరిక భవన్‌లో ఆదివారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్వహించడంతో ఇండ్లు వచ్చిన వారు ఆనందంతో ఉండగా ఇండ్లు రాక అనేక మంది దుఃఖంతో వెనుతిరిగారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రా అనడంతో అనేక మంది ఆశతో వచ్చారు. కుర్చీలు సరిపోకపోవడంతో అనేకమంది నేల మీదనే కూర్చున్నారు. ఆర్డీఓ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీలకు 60 శాతం, ఎస్టీలకు 10 శాతం, మైనార్టీలకు 10 శాతం, వికలాంగులకు ఐదు శాతం, జనరల్‌కు 15 శాతం విధంగా డ్రా నిర్వహించారు. పోలీస్ బందోబస్తు నడుమ డ్రా సుమారు 560 ఇండ్లకు డ్రా నిర్వహించారు. బీసీలకు తక్కువ ఇండ్లు కేటాయించడంతో అనేకమంది వెనుతిరిగి మహిళలు వెళ్లిపోయారు. అనేక సంవత్సరాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వేచిచూస్తున్నామని అర్హులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో 30 వ వార్డులో కొంతమందికి ప్రజాప్రతినిధులు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తానని వాగ్దానం చేశారు. ఆ వాగ్దానం చేసిన వారు ఎవ్వరికీ రాకపోవడంతో ఆందోళన చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి బయలుదేరి రావడంతో విషయం తెలుసుకున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. అక్కడక్కడ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల ఇండ్ల ముట్టడికి ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్‌శర్మ, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఆందోళన...

పట్టణ పరిధిలోని బాలాజీ నగర్‌లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద గతంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బాలాజీనగర్ వాసులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చాడని, ఇప్పుడు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కంచే వేసి నిరసన తెలియజేశారు.

డీసీఎం ఢీ కొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-గరిడేపల్లి

డీసీఎం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని మర్రికుంట గ్రామంలో జరిగింది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌కు చెందిన సయ్యద్‌బాబు మియా(70) పాత ఇనుప సామాన్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే బాబుమియా భార్య హామీనా సుమారు 40 రోజుల క్రితం గుండెపోటుతో చనిపోయింది. సాంప్రదాయం ప్రకారం చివ్వెంల మండలంలోని బొక్కల తండా గ్రామంలోని తన కూతురు ఇంట్లో నిద్ర చేయడానికి వెళ్ళి ఆదివారం తిరిగి తన టీవీఎస్ ఎక్సెల్ బండి మీద నేరేడుచర్లలోని తన ఇంటికి వెళ్తుండగా మర్రికుంట గ్రామ శివారులో మూలమలుపు వద్ద డీసీఎం ఢీ కొట్టింది. దీంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని అల్లుడు మునీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండల్ రెడ్డి తెలిపారు. మృతునికి ఒక కుమార్తె ఉన్నది.



పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా సెంటర్‌లో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, నాయకులు సామల శివారెడ్డి, కస్తాల శ్రావణ్ కుమార్, కుక్కడపు మహేష్ గౌడ్, బాచి మంచి గిరిబాబు, జక్కుల మల్లయ్య , సుంకర శివరాం యాదవ్, ఎడవల్లి వీరబాబు, తేజ వత్ రాజా నాయక్, కోతిసంపత్ రెడ్డి, గొట్టేముక్కల రాములు, చక్కెర వీరారెడ్డి మచ్చ వెంకటేశ్వర్లు, వెలిదండ వీరారెడ్డి, కారింగుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో...

హుజూర్‌నగర్ : టీఎస్‌పీఎస్‌సీ పేపరు లీకేజీ బాధ్యుడైన రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌ను మంత్రివర్గం నుండి వెంటనే బర్త్ రఫ్ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఇందిరా సెంటర్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, దేశ్ముఖ్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కడపు మహేష్, సుంకరి శివరాంయాదవ్, జక్కుల మల్లయ్య, బాచి మంచి గిరిబాబు, కౌన్సిలర్లు రాజు నాయక్, కోతి సంపత్‌రెడ్డి, ఎడవల్లి వీరబాబు, చక్కర వీరారెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు , వెలిదండ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తలో టీఎస్పీఎస్సీ కమిషన్ పరీక్ష పేపర్ల లీకేజీని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇంతలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్, కేటీఆర్ ఫ్లెక్సీ బొమ్మలను దగ్ధం చేయడానికి ప్రయత్నించారు. అది గమనించిన పోలీసులు అనుమతి లేదంటూ ఫ్లెక్సీ బొమ్మలను దగ్ధం చేయకుండా అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారని ఆరోపించారు. పట్టణ ఎస్సై రామాంజనేయులుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాగ్వాదానికి దిగారు. శాంతి యుతంగా ధర్నా చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అవుదొడ్డి ధనమూర్తి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగవేటి రామారావు, గంధం జానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేట : టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీకి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు పేపరు లీకేజీ ఘటనను నిరసిస్తూ ఆదివారం జిల్లాకేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ సంబంధిత మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలనిడిమాండ్ చేశారు.పేపర్ లీకేజీకి సంబంధించి మంత్రి కేటీఆర్ సిట్ విచారణను నిర్వీర్యం చేసే విధంగా మాట్లాడుతున్నారన్నారు.ఒక పక్క సిట్ దర్యాప్తు జరుగుతుంటే, ఈ ఘటనలో కేవలం ఇద్దరి ప్రమేయం మాత్రమే ఉందని కేటీఆర్ చెప్పడం శోచనీయమన్నారు. ఎంతో మంది నిరుపేద విద్యార్థులు ఏండ్ల తరబడి వేచి చూసి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇచ్చిన నోటిఫికేషన్ లను చూసి కష్టపడి చదివి పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అర్హత పరీక్ష రాసి, ఉన్నత మార్కులు సాధించి, ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు ప్రశ్నాపత్రం లీకేజీ అయ్యిందనే వార్త జీర్ణించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకుని ఆత్మహత్యలకు పాల్పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వాధినేత కేసీఆర్ పట్టించుకోనట్టుగా ఉండడం క్షమించరానిదన్నారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కొప్పుల వేణారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరు శైలేందర్, సేవాదళ్ జిల్లా చీఫ్ ఆలేటి మాణిక్యం, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మండలఅధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, కుమ్మరికుంట్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...



కోదాడలో...



హుజూర్‌నగర్‌లో...

తుంగతుర్తి: కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో సీఎంకేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,ఉపాధ్యక్షులు వెంకన్న,రుద్ర రామచంద్రు,గుండగాని వెంకన్న,తూర్పుగూడెం ఉపసర్పంచ్ గుండగాని మహేందర్, పంజాల ప్రభాకర్, అన్నారం సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, ఉప్పుల రాంబాబు, అబ్దుల్,నాగరాజు,గంగయ్య, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
సోమవారం 20 మార్చి 2023



హిమజకు ఇన్‌స్పైరింగ్ ఉమెన్ అవార్డు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

సేవా హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సభ్యురాలు హిమజ ఆదివారం హైదరాబాదులోని లకిడికపూల్‌లో ఉమెన్ ఇన్‌స్పైరింగ్ అవార్డును సహాయ ఫౌండేషన్ నిర్వాహకుల చేత అందుకున్నట్లు తెలిపారు.అవార్డు గ్రహీత హిమజ మాట్లాడుతూ మంచిసంస్థలో తాను సభ్యురాలిగా ఉండడం అదృష్టంగా భావిస్తునన్నారు.తనకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సంస్థ వ్యవస్థాపకుడు బుషపాక శివకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.శివ సపోర్ట్‌తో ఇంకా మంచి కార్యక్రమాల చేస్తా మన్నారు.సేవా హెల్పింగ్ హ్యాండ్స్ తరపున ఈ అవార్డు అందకోవడం ఈ అవార్డు మా సంస్థ మహిళలకు అంకితం అన్నారు.



అయిలి యాదగిరికి ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రానికి చెందిన సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అయిలి సత్తయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కాగా ఆదివారం వారి కుటుంబసభ్యులను ఆలేరు మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బహుదూర్‌పేట మాజీ సర్పంచ్ జంపాలదశరథ, పట్టణ కార్యదర్శి గొట్టిపాముల రాజు తదితరులు పాల్గొన్నారు.



అకాలవర్షం-అపారనష్టం



చౌటుప్పల్‌లో...

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

మండలంలో శనివారం రాత్రి, ఆదివారం ఈదురు గాలులతో కురిసిన రాళ్లవానకు పంటలు నష్టపోయాయి.పెద్దఎత్తున ఇండ్లు కూలాయి, ఇండ్ల పైకప్పు రేకులు, కోళ్ల ఫారాలు షెడ్లు దెబ్బతిన్నాయి.అక్కడక్కడ చెట్లు కూలి వడగండ్లవానతో మండలంలో అపార నష్టం వాటిల్లింది.రాళ్ల వర్షానికి కూలిన, దెబ్బతిన్న ఇండ్లను కోళ్ల ఫారాలను నష్టపోయిన పంటలను అధికారులు, నాయకులు సందర్శించి పరిశీలించారు.మండలంలో కురిసిన భారీరాళ్ల వర్షానికి తుక్కాపురం గ్రామంలో 30 ఇండ్లసిమెంటు రేకుల, కోళ్ల ఫారం షెడ్లు రేకులకు రంధ్రాలు పడ్డాయి. సింగారం గ్రామంలోని జంపాల కిష్టయ్య తీరేపాక గ్రామంలో ఏనుతల రాములు మొరిపిరాల గ్రామంలో వంగరి సత్యనారాయణ పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసీల్దార్ జయమ్మ తెలిపారు.మండలంలో వరి, మామిడి, కూరగాయల పంటలు సుమారు 978 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, వర్షం కారణంగా ఇంకా కొన్ని గ్రామాల్లో పంట నష్టవిచారణ



బొమ్మలరామారంలో..

జరగడం ఆలస్యం అవుతుందని వ్యవసాయ శాఖ ఆలేర్ డివిజన్ ఏ డీఏ వెంకటేశ్వర్లు, ఎంఏఓ శిల్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయి,కోడి నగేష్, రైతు సమన్వయసమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, గ్రామ కో ఆర్డినేటర్ నాతిరాజు,ఆర్ఐ సీహెచ్.యాదగిరి, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : అకాల వర్షం రైతులను నష్ట పరిచింది.చౌటుప్పల్ మండలంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉన్న వాతావరణము ఒక్కసారిగా మారిపోయింది.పెద్ద పెద్ద ఉరుములు,మెరుపులతో రాళ్ళ వాన



రామన్నపేటలో...

కురిసింది.ఎస్.లింగోటం, మందోల్లగూడెం, పంతంగి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అకాల వర్షం పంట నష్టం కలిగించింది.ఉరుములు మెరుపులతో కూడిన రాళ్ల వర్షంతో పంట పొలాల్లో వడ్లు రాలిపోయాయి. ఈదురు గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. రాలిన వడ్లను చూసి రైతులు ఆందోళన పడుతున్నారు. చేతికొచ్చిన పంట అకాల వర్షంతో పొలాల్లోనే రాలిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. రాళ్లతో కూడిన వర్షం గ్రామాల్లోని రైతులను నష్టపరిచింది.ఎస్ లింగోటం గ్రామంలో ఓ రైతు పొలంలో దాదాపు వడ్లన్నీ రాలిపోయాయి. దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారు.

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

అకాల వర్షాలతో మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు నష్టపోయారు.వరి పొలాల్లో వడ్లని రాలిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగింది. ప్రభుత్వ అధికారులు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలి. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.అకాల వర్షంతో రైతన్న ఆగమయ్యారు.

మోత్కూరు:మోత్కూరు మండలంలో శనివారం రాత్రి, ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానతో రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో వడగండ్ల వాన కురవడంతో వరి చేలల్లో ధాన్యం రాలిపోగా, మామిడి తోటల్లో పూత, కాత నేలరాలింది. సుమారు అరగంటకు పైగా సీసం గోలీల సైజులో వడగండ్లు కురవడంతో మండలంలో వరి చేలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు. మండలంలోని పనకబండ గ్రామంలో కోతకు వచ్చిన కౌలు రైతు బత్తిని శ్రీనుకు చెందిన నాలుగు ఎకరాల వరి చేనులో 90శాతం మేర ధాన్యం రాలిపోయింది. అప్పు చేసి సాగుచేసిన పంట చేతికొచ్చే సమయంలో పూర్తిగా దెబ్బతినడంతో ఆ కౌలు రైతు చేనును చూసి కన్నీటి పర్యంతమయ్యాడు. మండలంలోని దాచారం గ్రామంలో రైతు అండెం పిచ్చిరెడ్డి మామిడి తోట, రైతు రామకృష్ణ కౌలుకు తీసుకున్న అండెం మధుకర్ రెడ్డి పది ఎకరాల నిమ్మతోటలో కాయలు రాలిపోయాయి. వడగండ్లతో వరి పంట దెబ్బతిన్న తమను ఆదుకోవాలని రైతులు శ్రీను, పన్నాల శ్రీనివాస్ రెడ్డితో పాటు పంటలు నష్టపోయిన రైతులు కోరారు. పాటిమట్ల గ్రామంలో ఎడవెల్లి సాగర్ సందీప్ ఇంటి పైకప్పు ఈదురుగాలులకు లేచిపోయింది. వడగండ్ల వానతో మండలంలో 450 ఎకరాల్లో వరి పంట, 50 ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతిని నష్టం జరిగిందని ఏవో స్వప్న, హార్టికల్చర్ అధికారి నసీమా తెలిపారు. వడగండ్ల దెబ్బతిన్న వరి చేలను ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్ రావు, ఏవో స్వప్న, ఏఈవో గోపీనాథ్ పరిశీలించారు.

బొమ్మలరామారం : మండలంలోని రెండు రోజులుగా ఉరుములు, మెరుపులు, వడగండ్లతో కూడిన వర్షం కురుస్తుంది.కురుస్తున్న అకాల వర్షాల కారణంగా పలు గ్రామాలలో టమాట,మామిడి,కొత్తిమీర కాకరకాయ, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.ఈ నేపథ్యంలో రైతు కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి.మండలంలోని మర్యాల గ్రామంలో కొత్తిమీర, కాకరకాయ,పంట అకాల వర్షంతో చేతికి రాకుండా రెండు ఎకరాల పంట పొలం నష్టపోయిందని రైతు చీర మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు.ఇబ్బందులు పడుతూ,పగలు రాత్రి కష్టపడి నిరంధించిన కొత్తిమీర అప్పు చేసి పెట్టుబడి పెడితే వడగళ్ల వర్షాలు వల్ల తీరిన నష్టం ఏర్పడిందని తెలిపారు.పకృతి వైపరీత్యం వల్ల దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



మోత్కూరులో..

రామన్నపేట : చేసిన కష్టం చేతికి అందేదాకా రైతు కష్టాలు పడక తప్పదు. కనిపించని దేవుళ్ళకు దండం పెడుతూ ఎదురుచూస్తూనే ఉంటారు... అలాంటి రైతులకు అకాల వర్షాలు, వడగండ్ల వానలు అపార నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి. ఆదివారం మండలంలోని రామన్నపేట, కొమ్మాయిగూడెం, సిరిపురం, వెల్లంకి తదితర గ్రామాలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలితో కూడిన వడగండ్ల వాన కురవడంతో చేతికి అంది వచ్చిన వరి పంట చెళ్లు పూర్తిగా



ఆత్మకూర్‌ఎంలో..

దెబ్బతిన్నాయి. పాలు పోసుకొని గట్టి గింజగా మారిన వడ్లు రాళ్ల దెబ్బకు రాలి నేలపాలయ్యాయి. నిండు పొట్ట మీద ఉన్న వరి చెళ్లు వడగండ్ల రాళ్ల దెబ్బ పొట్టలు పగిలి పోయాయి. సీసపు గుడి సైజులో వడగండ్లు పడడంతో రైతులు తీవ్ర భయాందోళనకుడయ్యారు. ఇండ్లల్లో ఉండే ప్రజలు వడగండ్ల రాళ్ల దెబ్బకు ఇండ్ల పైకప్పులు అదిరిపోవడంతో వణికిపోయారు. అర్ధగంట సేపు కురిసిన ఈ వడగండ్ల వాన ఆగిపోవడంతో రైతులు హుటాహుటిన వరి పంటచెళ్లకు చేరుకొని రాలిపోయిన వడ్లను, దెబ్బతిన్న వరి పంటను చూసి కన్నీరు పెట్టుకున్నారు. వడగండ్ల వాన కురవడం వల్ల మండలంలోని సిరిపురం, వెల్లంకి, కొమ్మాయిగూడెం, రామన్నపేట గ్రామాల పరిధిలోని చేతికొచ్చిన వందల ఎకరాలలోని వరి పంట దెబ్బతిన్నట్లు అనధికార సమాచారం మేరకు తెలుస్తోంది.అధికారులు సోమవారం వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించినట్లు సమాచారం.

సీఎంకేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం



నవతెలంగాణ-భువనగిరి

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు భువనగిరి పట్టణంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులను ఆదుకుని కుటుంబానికో ఉద్యోగం ఇస్తానని చెప్పి ఒక్క ఉద్యోగం ఇచ్చిన దాఖలాల్లేవన్నారు.దొంగ నాటకమాడి కావాలనే అభ్యర్థుల ద్వారా నుంచి లక్షలాది రూపాయలను ఫీజులుగా వసూలు చేసి జేబులో వేసుకున్నాడన్నారు.ఇప్పుడు తన అనుచర వర్గంతో నోటిఫికేషన్ ద్వారా ఇచ్చిన పరీక్ష పేపర్లను లీకేజీలు చేసి లక్షల రూపాయలు దండుకున్నాడని విమర్శించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ పేపర్ లీకేజీతో నిరుద్యోగుల అశలు ఆడియాశల య్యాయన్నారు.ఈ పాపం ఊరికే పోదని, ఇంతకు ఇంత కేసీఆర్ కుటుంబం అనుభవిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, పట్టణఅధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,కే.సొమయ్య, బాలరాజు పాల్గొన్నారు.

వడగండ్ల బాధితులకు ప్రభుత్వం నష్ట పరిహారమివ్వాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి పంటకు దాన్యం రాలిపోయి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి కోరారు.రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడం, సిరిపురం, వెల్లంకి గ్రామల పరిసర ప్రాంతాల్లో ఆదివారం వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి పంట చేల్లను, రాలిన వరిధాన్యాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నారాయణపురం, చౌటుప్పల్, వలిగొండ, పోచంపల్లి మండలాల్లో అకాలంగా కురిసిన వడగండ్ల వానతో రైతులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మూలిగె నక్కపై తాటిపండు అన్న చందంగా ఉందన్నారు.ఇప్పటికే వాతావరణం అనుకూలించక నట్టపిప్పి, ఇతర తెగులు సోకి ఒక్కో రైతు మూడు, నాల్గు సార్లు రసాయనాలు స్ప్రే చేసి ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఇప్పుడిప్పుడే వరి చైన్లు తేరుకుంటుండగా అకాల వర్షంతో దాన్యం రాలిపోయి రైతులకు కన్నీరే దిక్కయిందన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం యుద్ధప్రాతిపతిపదికన స్పందించి వ్యవసాయ అధికారులను వ్యవసాయ క్షేత్రాలవద్దకు పంపించి, పంటనష్టాలను అంచనా వేయించి, ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతుసంఘం మండల అధ్యక్షకార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయినిఆనంద్, నాయకులు ఎర్ర కాటమయ్య, శానగొండ వకటేశ్వర్లు, ఎర్ర రవిందర్, పొట్లచెర్వు నాగయ్య, ఆకిటి శ్రీను, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



ఆశాలపై పని భారం తగ్గించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఆశావర్కర్లపై పని భారం తగ్గించడంతోపాటు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కల్లూరి మల్లేశం,కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆశా యూనియన్ భువనగిరి మండల సమావేశం యూనియన్ అధ్యక్షురాలు పల్లెపాటి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఆశాలకు పారితోషికంతో సంబంధంలేని పనులు చేయించొద్దన్నారు.కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండల పీహెచ్‌సీలలో సమావేశాల పేరుతో, కంటి వెలుగు కార్యక్రమం పేరుతో నెలలో ఐదుసార్లు తిప్పుతున్నారన్నారు.కనీస ప్రయాణచార్జీలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు.

సీఐటీయు అధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతి

సీఐటీయు అధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి కే.లలిత, పీహెచ్‌సీ అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు సంతోష, జిల్లా కోశాధికారి పుష్ప, నాయకులు ప్రమీల, అనిత, సౌభాగ్య, శోభ, మమత పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు పదవులకు వన్నె తేవాలి

- సేవే పరమావధిగా పనిచేయాలి
- ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గ్రామస్థాయిలో సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాలలో ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పనిచేసి, పదవులకే వన్నె తేవాలని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి కోరారు.ఆదివారం అయిన భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు.ఎమ్మెల్సీగా ఆరేండ్ల కాలంలో తాను రూ.6 కోట్ల పైబిలుకు నిధులు ఖర్చు చేశానన్నారు.రూ.40 లక్షలు మాత్రం సీసీ రోడ్లకు కేటాయించి, మిగతావి మొత్తం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించానన్నారు. కమ్యూనిటీ భవనాలు సామాజిక భవనాలుగా, మహిళా సంఘాలకు, మహిళలు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి ఎంతోగానో ఉపయోగ పడతాయన్నారు. తాను మార్చి 29వ తేదీన తన పదవి కాలం అయిపోతుందని, ఇదే నా చివరి సమావేశమని ఉద్వేగ భరిత ప్రసంగం చేశారు.కమ్యూనిటీ హాల్ మంజూరు చేసిన కూడా సర్పంచులు సరైన సమయంలో స్పందించకపోవడంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఒక్కో సర్పంచ్‌కు తాను 50 సార్లు ఫోన్ చేసినట్లు వెల్లడించారు.గ్రామాలలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు రవాణా చార్జీలు రావడంలేదని రామచంద్రపురం సర్పంచ్ భువనగిరి శ్రీనివాస్ ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డిని ప్రశ్నించారు. రెడ్డినాయక్‌తండా గ్రామంలోని ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ గంటల తరబడి ఫోన్లు మాట్లాడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామానికి రేషన్ షాప్ మంజూరు చేయాలని రెడ్డినాయక్‌తండా సర్పంచ్ మంజునాయక్ కోరారు. కరోనా కేసులు ఇటీవల నమోదు అవుతున్నాయని వాటిపై ఏం చర్యలు తీసుకుంటున్నారని తుక్కాపూర్ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్ భువనగిరి మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి యామినిని ప్రశ్నించారు.ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం రెండు టీములుగా ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2318 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు, 1045 మందిలో 436 మందికి మందులు పంపిణీ చేశామన్నారు.భువనగిరి పట్టణం మండలంలో కలిపి 1436 మందికి సర్జరీ చేయాల్సి ఉందన్నారు. మండలంలో రెండు సాధారణ ప్రసవాలు జరిగినట్లు తెలిపారు. కునూరు ఎంపీటీసీ పాశం శివానందు మాట్లాడుతూ రామచంద్రపురం గ్రామంలో విద్యార్థులకు మూత్రశాలలో లేవన్నారు, ఉపాధి హామీ చట్టంలో పనిచేసే కూలీలకు కనీసం సౌకర్యాలు కల్పించడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ పార్టీలకు సంబంధం లేదని, ఉపాధిహామీ చట్టంలో చిన్న చిన్న పొరపాట్లు, సాంకేతిక కారణాలవల్ల డబ్బులు రావడంలేదని, అధికారులు అలసత్వం ఉందని అధికారులను మందలించారు. తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ నోముల పద్మ మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టంలో పనిచేసే కూలీలు నందనం గ్రామానికి డబ్బులు తీసుకోవాల్సి వస్తుందని కూలీలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.సిరివేణికుంట గ్రామ సర్పంచ్ పడాల అనిత మాట్లాడుతూ ఉపాధిహామీచట్టంలో పనిచేసిన వారికి డబ్బులు రావడం లేదన్నారు.గ్రామానికి రేషన్ షాప్ మంజూరు విషయంలో నాలుగేండ్లుగా పోరాటం చేస్తే జనవరిలో మంజూరైందన్నారు.రేషన్ షాపు నిర్వహణకు పాత గ్రామపంచాయతీ బిల్డింగును కేటాయించినా ఇంతవరకు రేషన్ షాప్ ఏర్పాటు తహసీల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. ప్రజలు సుమారు మూడు కిలోమీటర్లు వెళ్లి రేషన్ తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.ఈ విషయంపై సర్పంచులు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతారం సర్పంచ్ చిందం మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామాలలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డబ్బులు రావడంలేదని, 15వ ఆర్థికసంఘం నిధులను అధికారులు కరెంటు బిల్లులకు జమ చేసుకోవడంతో గ్రామపంచాయతీ నిర్వహణ చాలా కష్టమవు తుందన్నారు.మూడు నెలలుగా పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు.గ్రామాలలో ట్రాక్టర్ నిర్వహణ, ట్రాక్టర్ నడవడానికి డీజిల్, ప్రతిరోజు మొక్కలకు నీళ్ల పోయడం, నర్సరీ నిర్వహణ, గ్రామాలలో శానిటేషన్ చేయించడం, పైపులైన్ రిపేర్, మంచినీటి బోరు రిపేర్ చేయడం ఇలాంటి పనులు చేయాలంటే డబ్బులు లేక, త్రీవ ఇబ్బందులు పడుతు న్నామన్నారు. ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో 42 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగుకు మంజూరైందన్నారు.రాయగిరిలో 10 ఎకరాలు పెంచికలపాడులో 22 ఎకరాలు, నాగిరెడ్డిపల్లి గ్రామానికి 2 ఎకరాలు, ఆరుగురు రైతులు 9.20 ఎకరాలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరికి నాలుగేండ్ల పాటు ఎకరానికి రూ.4200 మెయి ంటెనెన్స్ వస్తుందన్నారు.ఆర్ అండ్‌బీ ఏఈ సైదులు మాట్లాడుతూ భువనగిరి ముత్తిరెడ్డిగూడెం బస్వాపురం దాతరపెల్లి రోడ్డుకు రూ.1.20 కోట్లు మంజూర య్యాయన్నారు. భువనగిరి గుర్రాలదండి రోడ్డుకు రూ.1.80 కోట్లు మంజూరయ్యాయన్నారు.అనాజిపురం టు జంపల్లి రోడ్డు పనులను త్వరలో ప్రారంభిం చనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీకి సన్మానం

ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి పదవి కాలం మరో 10 రోజులలో ముగియనుండగా ఎంపీపీ ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీటీసీలు శాలువాతో ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అనురాధాదేవి,ఎంపీటీసీలు బొక్క కొండల్‌రెడ్డి, రాసాల మల్లేష్‌యాదవ్, పాశం శివానంద్, మట్ట పారిజాత శంకర్‌బాబు, గుగులోతు సుజాత, సర్పంచులు రాంపల్లి నగేష్, చిందమ్ మల్లికార్జున్, భువనగిరి శ్రీనివాస్, నోముల పద్మ, పడాల అనిత, మండల అధికారులు పావని, సైదులు, ప్రసాద్, నాగవర్ధన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీరనారి మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

వీరనారి మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంభించే మహిళా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ కోరారు. తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని బాహేర్‌పేటలో నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.భూమి,భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి నైజా నిరంకుశ విధానాలను గెరిల్లా యుద్ధవ్యూహంతో పోరాడిన వీర వనిత స్వరాజ్యం అన్నారు.స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వాలు అవలంబించే విధానాలపై పోరాడి మహిళా హక్కుల కోసం చట్ట సభల్లో నినదించిందన్నారు.మహిళలకు బస్సుల్లో సీట్లు కావాలని,మద్యంకు వ్యతిరేకంగా లక్షలాది మహిళలను చైతన్యం చేసిందన్నారు.ఆమె స్ఫూర్తితో మహిళలు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు దండు స్వరూప,పట్టణ నాయకురాలు ఆడెపులక్ష్మీ, దండులత, ధనలక్ష్మీ,



భువనగిరిలో..

సరిత, కవిత, భాగ్య,రేణుక, మౌనిక, ప్రీతి, ధరణి, యామిని,కమలమ్మ, పోచమ్మ, సత్తమ్మ, లక్ష్మీ రేణుక పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ వీర వనిత మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ప్రతి కమ్యూనిస్టు ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ మండల కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల నాయకులు బోయిని ఆనంద్, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయ భాస్కర్, గొరిగె సోములు, పెండెం బ్రహ్మయ్య, మేడి గణేష్, మేట్టు శ్రవణ్, అప్పం సురేందర్, ఎర్ర కాటమయ్య, రాపోలు ప్రభాకర్, శానగొండ వెంకటేశ్వర్లు, పల్లెసత్యం, వేముల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో...

ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో శనివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈదురుగాలులతో మెరుపులతో విద్యుత్ సరఫరాకి అంతరాయం ఏర్పడింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా పట్టణ ప్రజలు ఇండ్లకు పరిమితమయ్యారు.సీసీ రోడ్లన్నీ జలమయమయ్యాయి. వర్షం కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. పట్టణంలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా వర్షం నీరు నిలిచింది. విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు , పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఇబ్బంది తలెత్తింది.

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం

ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి

నవతెలంగాణ-బీబీనగర్

ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం పోచంపల్లికూడలి వద్ద 5న ఢిల్లీలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్న నేపథ్యంలో చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా విద్యుత్ ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పాలని చూస్తుందన్నారు.అదే జరుగుతే వ్యవసాయం మీద వచ్చే రాబడి అంతా కరెంటు బిల్లుకు సరిపోవన్నారు.కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్స్ పెట్టి కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచే పెట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, నాయకులు పాశం బాలయ్య, తిక్క నర్సింహ, మంచాల రమేష్, శివగోని సుదర్శన్, మంచాల సోమయ్య భాస్కర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన చెవ్వ కనకయ్య రూ.15 వేలు, కాండూరి రేణుకకు రూ.59 వేలు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరయ్యాయి.మంజూరైన చెక్కులను ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామఅధ్యక్షుడు జంగస్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాలఅంజయ్య, విద్యా కమిటీ చైర్మెన్ రాజబోయిన కొండల్, నాయకులు దూసరి గణేష్, సొంటెం ప్రవీణ్,శంకరయ్య, సిద్ధులు,మురళి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టం చెల్లించాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

శుక్రవారం, శనివారం ,ఆదివారం కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని పంటనష్టం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నష్టపోయిన ఎకరానికి వరి ధాన్యానికి రూ.25 వేలు చెల్లించాలని కోరారు.మామిడిపండ్ల తోటలు, కూరగాయలతోటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి ఆంజనేయులు, గోపాలయ్య, సాయిలు, శ్రీనివాసరాజు, జానమ్మ, సరళ ,పూలమ్మ ,హాలిమా, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరు రూరల్

మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల సీపీఐ నాయకుడు అయిలి సత్తయ్య తండ్రి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ శాసన సభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బహదూర్‌పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,నాయకులు శ్రీనివాసరాజు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్ పథకం వర్తిస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలకు ఈ-కేవైసీ చేసేందుకు ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మన్మధరెడ్డి, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మామిడి సోమయ్య, తాళ్లపల్లి మధు, మామిడి శ్రీను, అంజయ్య, సతీష్, సందీప్, చామకూరి వెంకటేష్, గుండు బుచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఏ శాఖలోనూ పారదర్శకత లేదు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్రంలో ఏ శాఖలో పారదర్శకత లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రశ్న పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, మంత్రి కేటీఆర్‌ను బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లక్షల మంది నిరుద్యోగులు ఆందోళన చెందుతుంటే సీఎం కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దుచేసి చైర్మెన్, సభ్యులు ఇతర బాధ్యులందరినీ ప్రాసిక్యూట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మన్మధరెడ్డి, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పోకల రాములు, మాజీ సర్పంచ్ మామిడి సోమయ్య, శ్రీను, అంజయ్య, సతీష్, సందీప్, తాళ్లపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ-ఆలేరురూరల్

టీఎస్పీఎస్సీ కాంపిటేషన్ ఎగ్జామ్ పేపర్ లీకేజీకి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ఆలేరు మండల అధ్యక్షులు కోర్నాజు వెంకటేశ్వరరాజు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, రాష్ట్ర నాయకులు వెంకటస్వామి మాట్లాడారు.విద్యార్థుల ఉద్యమాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఒక నియంత పాలన సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్‌ను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థులు చదువుకుంటే మేధావులు అయి తమను ప్రశ్నిస్తారని, వారు ఎదగకుండా చేయాలనే ప్రయత్నం చేసి పేపర్ లీకేజీలు భాగస్వాములయ్యారన్నారు.పేపర్ లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అనిత, గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి అంజయ్య, గొట్టం విజేందర్ రెడ్డి,బండ్రు జహంగీర్, జిల్లా నాయకులు పల్లె సంతోష్,ఉట్కూరి సురేష్, కర్రె అజయ్, ఎన్‌ఎస్‌విఐ మండల అధ్యక్షుడు సుంకరివిక్రమ్, మండల నాయకులు ఆంజనేయులు, రాజు, శ్రీను, నరేష్, దశరథ,మహేష్,చందు, సాయి, శ్రీకాంత్, బాలరాజు,చింటూ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షల పేపర్ల లీకేజీ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అవినీతి పాలనను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోనిరామచంద్రు , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అవిశెట్టి సుధాకర్, కొప్పుల కర్నాకర్‌రెడ్డి, పట్వారి అంజయ్య, బుంగపట్ల యాకయ్య, జినుకల కనకయ్య, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బండారు ప్రశాంత్‌రెడ్డి, మండలఅధ్యక్షుడు నిమ్మలశ్రీనివాస్, జంగనాగయ్య, బందెల రవి, బుర్ర యాదయ్య, జి.రాములు, సి.యాదయ్య, టి.యాదగిరి, జి.సోమయ్య, కోల శ్రీనివాస్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై సీబీఐతో విచారణ జరిపించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మలయ్య డిమాండ్ చేశారు.స్థానిక రామన్నపేట సుభాష్‌సెంటర్‌లో సీఎంకేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, మాజీ ఎంపిటిసి సాల్వే ర్ అశోక్, నాయకులు అయ్యాడపు నర్సిరెడ్డి, సంగిశెట్టి బాబు, యజాజ్ హమద్, గురుకు శివ, మొహ్మద్ జాని, నోముల లింగ స్వామి, మొహమ్మద్ ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: మండలకేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎంకేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు మహేందర్‌గౌడ్, మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం, జిల్లా నాయకులు భూపతియాదయ్య, రామ్‌జ్‌నాయక్, ఎర్రోళ్ల బాబు, శీలం చంద్రారెడ్డి, మేడిశెట్టి సురేష్, మహిళా అధ్యక్షురాలు చెడుదీపు అంబా బాయ్, మాజీ అధ్యక్షులు బిర్రు లవన్ కుమార్, యమ్మ బీరప్ప, ఎల్లయ్య, బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు**సూర్యాపేటకలెక్టరేట్:** తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్సీ నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపి, కారకులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి, అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించి టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే ప్రక్షాళన చేయాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు.ఆ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1, టీపీఓ పేపర్ లీకేజీ ఘటనలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, జీవన్, వాజీద్,రమేష్, నగేష్,సునీల్, పద్మ, వెంకటమ్మ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీకి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ముక్కాల అవిలమల్లుయాదవ్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో నిరసన ప్రదర్శన చేశారు.అనంతరం కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి పచ్చిపాల వెంకన్నయాదవ్, బొబ్బిలి వెంకన్న, పాక అమృతమల్లు,మాజీ మార్కెట్‌డైరెక్టర్ ఉబ్బని రఘుపతి,మండల యూత్ అధ్యక్షులు మామునూరి ఉపేందర్,లక్ష్మణ్, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు కూజ ఎల్లేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేసీఆర్ బాధ్యత వహించాలని,కేటీఆర్‌ను భర్తరఫ్ చేయాలి డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్,

మైనార్టీ సెల్ మండల చైర్మెన్ మహమ్మద్ ఆఫీస్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కందుకూరి విశ్వేశ్వర్, ఎస్‌టీ సెల్ చైర్మెన్ గుగులోతురాజు, మండల నాయకులు పేరాల వీరేష్, సర్పంచులు రామోజీ, ప్రేమ్‌ప్రసాద్, కాంగ్రెస్ వెలిశాల గ్రామ నాయకులు దూపాటి అశోక్, కడారి మల్లేష్, మామిడాల గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న, లకోట మల్లారెడ్డి, మహేష్, కాంగ్రెస్ తొండ గ్రామనాయకులు ఓర్సు వెంకన్న,రెడ్డిమల్లదయాకర్, జంపాల నరేష్,సోమయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్, నర్సింహ, కొత్తపల్లి ఉపేందర్,కల్యాణ్, నాయకులు పేరాలనరేష్,రషీద్, సంతోష్, రుతీష్, చింటూ, నవీన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : టీఎస్పీఎస్సీ పేపర్ లీక్స్‌పై కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి ఉద్యమంలో భాగంగారాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలకేంద్రంలోని చౌరస్తా ఆధ్వర్యంలో చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగనషీర్‌గౌడ్, రమావత్ రమేష్,పెద్దబ్రహ్మం, నల్లకుంట రవి, అక్కెనపల్లి నరేష్,జాజిరెడ్డిగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల నరేష్ ,మాదగాని విక్రమ్, మామిడి నాగరాజు, మేకల సత్యనారాయణ, నిమ్మల నిరంజన్, బింగి లింగమల్లు, మర్రిపల్లివంశీ,ఎస్‌కె.అమ్మినిద్దున్, మహంకాళి శ్రీనివాస్, ఎస్‌కె ఇమ్రాన్,వల్లాల కోటి, శిగ జగదీష్,చినగాని శేఖర్,చినగాని శంకర్,నిమ్మలకుమార్, నిమ్మల రవి, బోయపల్లి శోభన్, కామగాని మధు, మామిడి రాజు,మహేష్‌నాయుడు, రేగటి సాయి,సురేష్, పగిడిమర్రి మహేష్, బూడిద అశోక్, నర్సింగశేఖర్, పులిచెర్ల మహేష్,నర్సింగ మహేష్,కోటమర్తి శ్రీకాంత్,నోముల గణేష్, మేడబోయిన పవన్,మండల ప్రవీణ్,ఉయ్యాలవాడ లింగయ్య,భిక్షం పాల్గొన్నారు.

చివ్వెంల: మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్ననాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమీర్, లాలూనాయక్, చాంద్‌పాషా, వెంకన్న, వీరబోయిన సైదులు, లక్ష్మణ్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మోహన్, పత్తిపాక వేణుధర్, చందు, మీరా, గౌతమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి నిర్ణయాలతోనే గ్రామాభివృద్ధి

నవతెలంగాణ-రాజపేట

సమిష్టి నిర్ణయాలతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని రఘునాథపురం సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ ఆదివారం గ్రామ సభను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో అందరి సమిష్టి నిర్ణయాలతో పాలకవర్గం గ్రామసభ తీర్మానాలు చేసిన తర్వాతే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రఘునాథపురం సర్పంచ్ గాడేపల్లి శ్రవణ్‌కుమార్,ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ మండలయువజన అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులుకటకం వెంకటేశం, చిన్న వెంకటేశం, కలకుంట్ల కర్నాకర్, బొమ్మ నరేష్,బత్తెం పెద్దులు, కొంగరిరాజు, మార్క నరేందర్‌గౌడ్, మార్కశివగౌడ్, మిట్ట కార్తీక్‌గౌడ్, రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన హరిశంకర్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సుధగాని ఫౌండేషన్ చైర్మెన్ సుధగాని హరిశంకర్‌గౌడ్ ఆదివారం ఉప్పల్‌లో సన్నిహితులైన బత్తిని ప్రశాంత్‌గౌడ్, బందారపుస్వప్న, సత్యనారాయణగౌడ్‌ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సత్య నారాయణ వ్రత పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుధగాని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బాలుడికి ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన బందారపు బాలకృష్ణ-పద్మ ల కుమారుడు తులసీరాం (3) ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ఎల్బీనగర్ అంకుర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తులసిరాంకు నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆదివారం 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ పేద గీత కార్మిక కుటుంబానికి చెందిన తులసీరాంకు అత్యవసరంగా ఆపరేషన్ చేయడానికి లక్షల్లో ఖర్చు ఉంటుందని వైద్యులు తెలిపారన్నారు.డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకొని ఈ చిన్న ఆర్థికసాయం చేశామన్నారు.దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, నాగరాజు, అయితగోని అజయ్, తదితరులున్నారు.

ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కేంద్ర ప్రభుత్వం యువతకు కల్పించిన ఉద్యోగాలపై తక్షణం శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులకు ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి పట్ల ఎంత మాత్రం సోయిలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఎంత మంది రైతులను ఆదుకున్నారని, రైతుల కోసం తీసుకువచ్చిన సంక్షేమ పథకం ఒక్కటైనా ఉందా అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రెవెంకటయ్య, యాదాద్రి మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, భరత్‌గౌడ్, మిట్ట వెంకటయ్య, కొండల్‌రెడ్డి, పాండవుల భాస్కర్, కళ్లెంస్వాతి పాల్గొన్నారు.



మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం కృషిచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, కమ్యూనిస్టు ముద్దుబిడ్డ మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం కృషిచేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు కోరారు.ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం తెలంగాణ సాయుధ పోరాటంలో 13 సంవత్సరాల వయసులోనే తుపాకీ పట్టి ఆనాటి భూస్వాముల వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ప్రజల విముక్తి కోసం దున్నే వానికి భూమి కావాలనే నినాదంతో కొనసాగిన ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు.నాలుగువేల ప్రాణాల బలిదానం, మూడువేల గ్రామాల స్వరాజ్యం, 12 లక్షల ఎకరాల భూ పంపిణీలో మల్లు స్వరాజ్యం ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు బొజ్జ బాలయ్య, ఎస్‌కె.మదార్, మానె సాలయ్య, పాపయ్య, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్కరాజు యాదగిరి పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో...

మోత్కూరు: నిజాం ఆగడాలను ఎదురించి పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యంను ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు.మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మోత్కూరులో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, సీఐటీయూ జిల్లా నాయకులు కూరెళ్ల రాములు, కూరెళ్ల నర్సింహ,కందుకూరి నర్సింహ, బొడిగె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజ్ నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యులైన వారిని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య, దైద స్వప్న, కేతపల్లి సింగిల్ విండో చైర్మెన్ బొల్లా వెంకట్రెడ్డి, ఎంపీపీ శేఖర్, నాయకులు శ్రీనివాస్, గార్లపాటి రవీందర్ రెడ్డి, ఎండీ. యూసుఫ్, దేవికా, ధనమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కేసీఆర్, కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-నకిరేకల్

టీపీసీసీ పిలుపు మేరకు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం పరీక్ష పేపర్ల లీకేజీకి నిరసనగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పిల్లల లలిత అకాలంగా మృతి చెందారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి దహన సంస్కరణ నిమిత్తం రూ. పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, బీజీఆర్ సైన్యం పాల్గొన్నారు.

రామకోటి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

ఉగాది పండుగ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని రామకోటి స్థూపం దేవాలయంలో ఆదివారం సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చిన్న కారు సన్న కారు పండించిన వరి పంట నేలకొరవడంతో రైతులు నష్టపోతున్నారని వెంటనే బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించేదని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రైతుబంధు ఇస్తున్నామని చెప్పి రైతులకు రుణమాఫీ నష్టపరిహారం సబ్సిడీ పరికరాలు ఏమి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సంఘం చైర్మన్ దశరథ, నర్సింగరావు ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: ఈదురుగాలులు, వడగండ్ల వానతో పంటలు, మామిడి తోటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి, మామిడి తోటలను సందర్శించి రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట అకాల వర్షంతో తీవ్రంగా దెబ్బతిన్నదని, ఈదురుగాలులు, వడగండ్ల వానతో వరి చేలల్లో ధాన్యం, మామిడి తోటల్లో కాయలు 50 శాతానికి పైగా రాలిపోయాయని, పంట నష్టంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని, ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపెల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, కొంపెల్లి గంగయ్య, సైదులు, రైతులు కొప్పుల సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో...

కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-వేములపల్లి

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజ్‌కి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం కేసిఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాలికాంతారెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లరెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పుట్టల శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, మాజీ సర్పంచులు రేగటి రవీందర్‌రెడ్డి, నాగవెల్లి మధు, పుట్టల పెద్ద వెంకన్న, పుట్టలకొమ్ము వెంకన్న, బుసిరెడ్డి వెంకటరెడ్డి, దైదాగిరి, పల్లె వెంకటయ్య , హాజీ, పుట్టల జానయ్య , అశోక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి చేయడం హేయమైన చర్య

నవతెలంగాణ-నల్లగొండ

తీన్మార్ మల్లన్నకు సంబంధించిన క్యూ న్యూస్ ఛానల్ ఆఫీస్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం హేయమైన చర్య అని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజావ్యతిరేక విధానాలను నిరంతరం ఎప్పటికప్పుడు తన క్యూ న్యూస్ చానల్ ద్వారా ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్తున్న బడుగు బలహీనవర్గాలకు చెందిన జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నపై కక్ష గట్టి తనకు సంబంధించిన ఛానల్ ఆఫీస్‌పై గుర్తు తెలియని గుండాలు దాడి చేసి కంప్యూటర్లు, ఫర్నిచర్ ఇతర సామాగ్రిని ధ్వంసం చేసి సిబ్బందిని భయబ్రాంతులకు గురిచేయడం జర్నలిస్టుల స్వేచ్ఛను హరించడమే అన్నారు. ప్రభుత్వం తక్షణమే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, సురేందర్, అనిల్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలి

నవతెలంగాణ-నల్లగొండ

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించడంలో పాలకులు విఫలం చెందారని ఆరోపించారు. కార్మిక హక్కుల హరిస్తున్న కేంద్ర విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు ఉజ్జినీ రత్నాకర్‌రావు మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం నిరంతరం ఏఐటీయూసీ అండగా నిలిచి పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యునియన్ అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు ఎశబోయిన యాదయ్య, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి విశ్వనాధుల లేనిన్, బుచ్చయ్య, ఏ. విష్ణు, సైదులు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు గడువు పొడిగింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్స్ సొసైటీలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు టీఎస్ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల చిన్న నారాయణపురం ప్రిన్సిపల్ టీ. రమ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిఉన్న విద్యార్థులు ఆన్లైన్లోని సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పిల్లాయిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ప్రతిఒక్కరూ సహకరించి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సర్పంచ్ అందెల హరీష్ యాదవ్ అన్నారు.ఆదివారం సీసీరోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు.గ్రామంలో అన్ని వార్డులలో సీసీరోడ్లు పూర్తి చేసుకుందామన్నారు.గ్రామంలోని అండర్‌గ్రౌండ్‌డ్రయినేజీ, వీధిలైట్లు సిసి రోడ్లు ప్రజల అవసరాల కొరకు త్రాగునీటి సమస్య వాటర్ ఫిల్టర్ ద్వారా ప్రజలకు ఉచితంగా నీరు అందిస్తున్నట్లు తెలిపారు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గూడూరు బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కాంగ్రెస్ భువనగిరి మండల కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులను ఉత్సాహంగా ఎన్నుకున్నారు.అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎర్ర మహేష్,ఉపాధ్యక్షులుగా చిగురుపల్లీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పండుగ వినయ్, కోశాధికారిగా సల్ల పాండు, తాజ్ పుర్ గ్రామశాఖ అధ్యక్షునిగా ఓరుగంటి అంజనేయులు ఉపాధ్యక్షులుగా భాండ్రా చంద్రమౌళి, గుండ్లపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బొమ్మారపు రామకృష్ణలను కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కోర్ కమిటీ నాయకులు మాట్లాడుతూ రానున్న రోజులలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి కృష్ణారెడ్డి, విఠల్,వెంకటేశ్, చిక్కులవెంకటేశం, నానం కృష్ణ, పాశంశివానంద, పిన్నెంరాజు, వల్లందాసు ఆదినారాయణ,సీనియర్ నాయకులు ఎర్ర శ్రీరాములు, మీనారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మహేష్, బాలరాజు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని అక్కంపల్లి ఆవాస గ్రామం సాయిరెడ్డిగూడెంకు చెందిన యంపాల కళమ్మ భర్త బుచ్చిరెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.60 వేల చెక్కును బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నర్సింహ,ఉపసర్పంచ్ గూడూరు కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు శంకరి బాలరాజు, కార్యకర్తలు గూడూరు బాల్‌రెడ్డి, బుంగపట్ల ప్రభాకర్, కేశబోయిన లక్ష్మయ్య, ఎర్ర మహేందర్, గీశ శ్రీనివాస్, బంగపట్ల బాలరాజ్,యాస వెంకటరెడ్డి, గూడూరు నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.5 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బండి రామనర్సయ్య కుటుంబసభ్యులను ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించారు.రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘంచైర్మెన్ గాజుల దశరథ, గంగరాజు రామకృష్ణ, కొమురయ్య , భిక్షపతి,పరమేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ- చిట్యాలటౌన్

సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్ ముప్ప వాసుదేవరెడ్డి సహకారంతో ఆదివారం స్థానిక ముప్పమల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ చిట్యాల పట్టణానికి చెందిన సీనియర్ డాక్టర్ ముప్ప వాసుదేవరెడ్డి కిమ్స్ హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, పందిరి గీత, జిట్ట బొందయ్య, శ్రీనివాస రెడ్డి వివిధ పార్టీలకు చెందిన నాయకులు లాడే రాములు, బొబ్బలి శివశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన పొట్ట పంగి కిరణ్ మృతి చెందారు. ఆదివారం ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజుయాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.పదివేల ఆర్థిక సాయం అందజేశారు.

బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రతి ఒక్కరు బ్యాంకులను, ప్రభుత్వం ద్వారా లభించే ప్రయోజనాలను, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం ప్రశాంత్‌కుమార్ బరియర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో శనివారం రాత్రి భారతీయ స్టేట్ బ్యాంక్ ఎల్లారెడ్డిగూడెం బ్రాంచ్ వారు సంధ్య శిబిరము అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గ్రామ సర్పంచ్ - మాధగోని అండాలు-నరసింహగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా 50 వేల రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు ముద్రా రుణాలు, వ్యవసాయదారులకు అగ్రికల్చర్ లోన్ ఉద్యోగస్తులకు పర్సనల్ లోన్ హౌస్ లోన్ వెహికల్ లోన్, స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకొని సకాలంలో డబ్బులు తిరిగి చెల్లిస్తే బ్యాంకుల నుంచి వచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం విజయ్‌కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్లారెడ్డిగూడెం బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ అమర్‌గౌడ్, నార్కట్‌పల్లి మండల ఏపీఎం దూదిమెట్ల శ్రీనివాస్ యాదవ్, గ్రామ ఎంపీటీసీ రామోజీ జయలక్ష్మి- వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ నెంబర్లు, వార్డు సభ్యులు, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామ ప్రజలు సమబావన సంఘం సభ్యులు, లీడర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సకాలంలో రుణాలు చెల్లించి రాయితీలను పొందిన రైతులకు మహిళా సంఘం సభ్యులను వారు సన్మానించారు.

అకాల వర్షం... తీరని నష్టం...

- అమ్మనబోలులో ఈదురు గాలులు
- ఇంటి రేకులు పగిలి ఒకరికి గాయాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో శనివారం రాత్రి ఈదురుగాలితో కూడిన ఆకాల వర్షం తీవ్ర నష్టాన్ని, విషాదం మిగిల్చింది. విపరీతమైన ఈదురుగాలితో గ్రామంలో ఉన్న గుడిసెలు, పెంకుటిల్లులలో నివసిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలో ఈదురు గాలులకు చెట్లు కూలిపోయాయి, చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయి గ్రామస్తులు ఇబ్బంది పడ్డారు.

ఇంటి రేకులు పగిలి ఒకరికి గాయాలు..

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఈదురు గాలులతో గ్రామానికి చెందిన కొల్లోజు రామాచారి ఇంటి పైకప్పు రేకులు లేచిపోయి పగిలి తలమీద పడి గాయాలైయ్యాయి. రామాచారి ప్రస్తుతం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వం ఆదుకోవలని రామాచారి భార్య కొల్లోజు నాగమణి దుఃఖంతో వేడుకుంటున్నారు.

రాంరెడ్డి మరణం బాధాకరం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

బుసిరెడ్డి రాంరెడ్డి లాంటి అనుభవం ఉన్న రైతు నాయకుడిని కోల్పోవటం చాలా బాధాకరమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన బుసిరెడ్డి రామ్‌రెడ్డి శనివారం రాత్రి రాత్రి మరణించడంతో గ్రామ ప్రజల అశ్రునయనాల మధ్య ఆదివారం అంతిమ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంతిమ యాత్రకు హాజరై మృత దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, విద్యుత్ శాఖ ప్రజా సంబంధాల అధికారి కంచనపల్లి, రమేష్‌బాబు, స్థానిక సర్పంచ్ పుల్లాభట్ల ప్రవీణ్ కుమార్, మండల పార్టీ కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, తిప్పర్తి సిలార్మియగూడెం, సర్పంచులు రొట్టెల రమేష్, ఎర్రమాద నరేందర్ రెడ్డి,స్థానిక నాయకులు, కందుల లక్ష్మయ్య, గుర్రం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంగన్‌వాడీలకు ఒంటిపూట బడులు

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పాఠశాలలకు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కానీ అంగన్‌వాడీ స్కూళ్లకు ఒక్కపూట ఒంటిపూట బడులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు దాంతో అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నేటినుంచి అంగన్‌వాడీ స్కూళ్లకు కూడా ఒక్క పూట బడులు నిర్వహించాలని ఐసీడీఎస్ కమీషనర్ జీవో నంబర్ 847 ను నేడు విడుదల చేశారు. ఈనెల 20 సోమవారం నుంచి ఒక్కపూట బడులు నిర్వహిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ లబ్ధిదారులు, టీచర్లు ఊరట పొందుతున్నారు.

ఆటల పోటీల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆటల పోటీల్లో గెలుపోటుములు సహజమేనని ప్రముఖ సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల లక్ష్మారెడ్డి, బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం జంకు తండా గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన టీంలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. మొదటి బహుమతి లక్ష్మారెడ్డి అందజేయగా బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్, ధనావత్ రమేష్, దానావత్ కిషన్ నాయకులు రెండవ బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ సైదులు, కౌన్సిలర్ రవినాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్‌రెడ్డి, చిన్న రాజు, ఇమ్రాన్, మౌలా, వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్లు దివాకర్, రఘుపతి సోను, సత్తి, పవన్, చీనా నితిన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల.. నెరవేరిన వేళ

- సెర్ప్ ఉద్యోగులకు ఉగాది తీపి
- పే స్కేల్ వర్తింపజేస్తూ జీవో నెంబర్ 11 జారీ
- ఏప్రిల్ 1 నుండి వర్తింపు
- 321 మంది ఉమ్మడి జిల్లా ఉద్యోగులకు మేలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఉద్యోగులు గత దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న కళ నెరవేరింది. సెర్ప్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది తీపిని ముందుగానే అందించింది. వారికి కొత్త వేతన విధానం (పే స్కేల్) అమలు చేస్తూ శనివారం ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెంబర్ 11ను జారీ చేసింది. 23 సంవత్సరాలుగా సెర్ప్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో వారికి వేతనాలు పెరగనున్నాయి. ఈఎస్ఐ, ఈపీఎఫ్ కొనసాగుతాయని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా 3,974 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 321 మంది సెర్ప్ ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వచ్చే నెల నుండి కొత్త వేతనాలు అందుకుంటున్నామని వారంతా ఆనందపారవశ్యంలో మునిగి తేలుతున్నారు.

హెచ్‌ఆర్ పాలసీ నుండి రెగ్యులర్‌తో సమానంగా...

గత 23 సంవత్సరాల క్రితం డీఆర్డీఓలో సెర్ప్ విభాగం ఏర్పాటయ్యింది. అందులో పని చేస్తున్న ప్రస్తుత ఉద్యోగులను హెచ్‌ఆర్ పాలసీ కింద తీసుకుంది. అన్ని శాఖలలో ఏడాదికి ఓసారి ఉద్యోగుల కాంట్రాక్ట్‌ను రెన్యువల్ చేస్తూ ఉండగా ఈ శాఖలో మాత్రం ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేస్తూ వస్తున్నారు. జిల్లా స్థాయి నుండి మండల, గ్రామస్థాయి వరకు వారంతా వివిధ పోస్టులలో విధులను నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు వారందరికీ పే స్కేల్, క్యాడర్‌గాని అమలు జరగలేదు. సెర్ప్ ఉద్యోగులంతా కొంతకాలంగా తమకు క్యాడర్‌ను కేటాయించడంతోపాటు పే స్కేల్ ఇవ్వాలంటే ప్రభుత్వానికి విన్నవించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా పే స్కేల్ అమలు చేస్తామని గత అసెంబ్లీ సమావేశంలో ప్రకటించింది. అందులో భాగంగానే పే స్కేల్ అమలు చేస్తూ జీవోను జారీ చేసింది. దీంతో ఇక ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసే ప్రక్రియకు ఫుల్ స్టాప్ పడింది. ఇకనుండి వీరంతా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలను అందుకోనున్నారు. 2018 వ సంవత్సరంలో ప్రభుత్వం ఉద్యోగులకు వర్తింపజేసిన 11వ పీఆర్సీ వీరికి వర్తించనుంది.

ఉమ్మడి జిల్లాలో ఉద్యోగులు...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డీఆర్డీవోలోని సెర్ఫ్ విభాగంలో పనిచేసే ఉద్యోగులు మొత్తం 321 మంది ఉన్నారు. నల్లగొండ జిల్లాకు సంబంధించి వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యోగులు 170 మంది ఉండగా సూర్యాపేట జిల్లాకు సంబంధించి 79 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి 72 మంది ఉన్నారు. విభాగాల వారీగా చూస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మండల సమైక్య కోఆర్డినేటర్లు (ఎంఎస్‌సీసీలు) 10 మంది ఉన్నారు. మినిస్టీరియల్ స్టాఫ్ అనగా (డ్రైవర్లు, ఆఫీస్ సబార్డినేట్లు, అడ్మిన్ అసిస్టెంట్లు) 13 మంది ఉన్నారు. (ఎంబికేలు) మాస్టర్ బుక్ కీపర్లు, (సీసీలు) కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కలిపి 194 మంది ఉన్నారు. (ఏపీఎంలు) అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు 90 మంది ఉండగా, (డీపీఎంలు) డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు 13 మంది, (పీఓ) ప్రాజెక్టు మేనేజర్లు ఇద్దరు ఉన్నారు. వీరందరికీ వచ్చే నెల ఒకటవ తేదీ నుండి కొత్త వేతనాలు అందనున్నాయి.

క్యాదర్లు, పే స్కేలు వివరాలు...

ప్రాజెక్టు మేనేజర్ ఎంపీడీవోలుగా, డీపీఎంలను సూపరింటెండెంట్లుగా, ఏపీఎంలను సీనియర్ అసిస్టెంట్లుగా, సీసీలను జూనియర్ అసిస్టెంట్‌లుగా, ఎమ్మెస్సీసీలను సభార్డినేటర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు జూనియర్ అసిస్టెంట్లుగా ఇకనుండి పరిగణించబడతారు.

పదవ తరగతి అర్హతతో పనిచేస్తున్న మండల సమైక్య కమిటీ కోఆర్డినేటర్లకు 19,000-58,850 స్కేలు వర్తిస్తుంది. ఇంటర్ అర్హతతో పనిచేస్తున్న మండల బుక్ కీపర్‌లకు 22,240-67,300 పే స్కేలు, డిగ్రీ అర్హతతో కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా ఉన్నవారికి 24,280 -72850 స్కేలు, పీజీ అర్హతతో సహాయ ప్రాజెక్టు మేనేజర్లుగా పని చేస్తున్న వారికి 32,810-96,890 స్కేలు. అదేవిధంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్లుగా పనిచేస్తున్న వారికి 42,300-1,15,270 స్కేలు, ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్న వారికి 51,320-1,27,310 పే స్కేలు పదవ తరగతి అర్హత గల డ్రైవర్లకు 22,900-69,150, ఆఫీస్ సబారినేటర్లకు 19,000-58,850, డిగ్రీ అర్హతతో అడ్మిని స్టేషన్ అసిస్టెంట్లు, ప్రాజెక్టు కార్యదర్శులుగా పనిచేస్తున్న వారికి 24,280-72,850 పే స్కేలు ఉంటుంది.

జీవితాంతం రుణపడి ఉంటాం..

ఏపూరి నరసయ్య (నల్లగొండ, సెర్ప్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు)



ఇది మా జీవితంలో గ్రేట్ డే. తెలంగాణ ఉద్యమంలో సెర్ప్ ఉద్యోగుల పాత్ర ఉంది. సకలజనుల సమ్మెలో పాల్గొన్నాం. ముఖ్యమంత్రి మాట ఇచ్చి నిలబెట్టుకున్నారు. కెసిఆర్ ఉద్యమ నాయకుడు ఉద్యోగుల కష్టాలేంటో తెలుసు. సీఎంకు జీవితాంతం రుణపడి ఉంటాం.

సీఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సహాయపడే సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 93 మందికి 35.50 లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, మార్పాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీను ,వేముల రాజు, గుడిపల్లి కృష్ణ ,శ్రీశైలంగౌడ్, వాంకునావత్ బిక్కు నాయక్, అనంతగిరి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కోలా సైదులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కోళ్ల సైదులు ముదిరాజును నియమిస్తూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదివారం నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియామకమైన కోలా సైదులు ముదిరాజ్ నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, నీలకంఠ ముదిరాజ్‌తో పాటు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వివిధ జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కోల సైదులు ముదిరాజ్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అడవిదేవుపల్లి నూతన ఎస్సైగా హరిబాబు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా హరిబాబు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్లగొండ జిల్లా స్పెషల్ బ్రాంచ్ నుండి బదిలీపై వచ్చిన వై.హరిబాబు నూతన బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

కొనసాగుతున్న కళా ప్రదర్శనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటిక పోటీలు మిర్యాలగూడలో కొనసాగుతున్నాయి. ఆదివారం నాటి పోటీలను రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి తదితరులు ప్రారంభించగా సుబ్బరాజు కళాపరిశత్ తిరుపతి వారిచే సింహ గర్జన పద్య నాటిక, శ్రీ మాతృశ్రీ కళానికేతన్ అనకాపల్లి వారిచే పనికిరానివాడు సాంఘిక నాటికలను ప్రదర్శించారు.

పెండ్లి కానుక అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని తోపుచర్ల గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీనివాస కళ్యాణం శుభమస్తు బీఎల్‌ఆర్ పెళ్లి కానుక ఏడవ వార్డు మెంబర్ షేక్ ఖాసిం కుమార్తె వివాహానికి తోపుచర్ల గ్రామ సర్పంచ్ మంగ యాదయ్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, వల్లపుదాసు యేసు, రాచూరి యాదయ్య, వల్లపుదాసు అశోక్, వార్డు మెంబర్ బొప్పని లక్ష్మయ్య, భరత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.